జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 352 విశాఖపట్నం శనివారం 19 ఆగష్టు 2023 8 పేజీలు వెల : 5.00



## వందకు పైగా నామినేటేడ్ పోస్టుల భర్తీపై..
# జగన్ కసరత్తు

అమరావతి,: అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మరోమారు పదవుల పండుగ ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పలు నామినేటెడ్ పదవుల పదవీ కాలం పూర్తయిన నేపథ్యంలో వారి స్థానంలో కొత్తవారికి అవకాశం కల్పించాలని అధినేత, సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారు. పార్టీ తొలిసారిగా అధికారంలోకి వచ్చిన తరువాత 2021 జులై 17న 137 నామినేటెడ్ పదవులను ఒకేసారి భర్తీ చేసి పార్టీలో పదవుల పండుగకు తెరతీసారు. ఇప్పుడు వీరందరి పదవీ కాలం పూర్తయిన నేపథ్యంలో త్వరలోనే మళ్లి ఇదే తరహాలో పదవులను ఒకేసారి భర్తీ చేయాలని, అదికూడా సామాజిక న్యాయం పాటిస్తూ ఎంపికలు ఉండాలని కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే పార్టీ బాధ్యుల నుండి ఎవరెవరు పార్టీకోసం పనిచేసి ప్రస్తుతం ఖాళీగా ఉన్నారన్న సమాచారాన్ని ముఖ్యమంత్రి సేకరించారు. వీరిలో ఈ పదవులకు వన్నె తేగలిగిన నేతలు ఎవరున్నారన్న దానిపై జల్లెడ పడుతున్నారు. ఇందులో భాగంగా తాను ఒక అవగాహనకు వచ్చిన నేపథ్యంలో శుక్రవారం పార్టీ ముఖ్య నేతలతో దీనిపై చర్చించేందుకు భేటీ కానున్నట్లు తెలుస్తోంది. గతంలో భర్తీ చేసిన 137 నామినే-టె-డ్ పదవుల్లో సగం మహిళలకు కేటాయించడంతో పాటు-సింహభాగం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు స్థానం కల్పించారు. ఈసారి భర్తీ చేసే విధానం కూడా అంతకు తీసిపోకుండా ఉండాలని సీఎం జగన్ ఆచితూచి అడుగులు వేస్తున్నారని చెబుతున్నారు.

**సామాజిక న్యాయమే ఎజెండగా**

ఇది ఎన్నికల ఏడాది కావడంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఈ పదవుల భర్తీలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత చేపట్టిన నియామకాల్లో సామాజిక న్యాయానికి పెద్ద పీట వేశారు. ఇప్పుడు ఎన్నికల ఏడాది కావడంతో నేతల్లో భారీ అంచనాలు ఉన్నాయి. వాటికి తగ్గకుండా అంతకు మించి ఏ విధంగా ఈ నియామకాలు చేపట్టాలన్నదానిపై సీఎం సహా పలువురు సీనియర్లు మల్లగుల్లాలు పడుతున్నారు. ఐతే, గతంలో ఈ నియామకాలు చేపట్టినప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 56 శాతం అంటే 76 మందికి పదవులు కేటాయించారు. 135 పోస్టుల్లో మహిళలకు 68, పురుషులకు 67 పదవులు ఇచ్చారు. ఇప్పుడు కూడా ఇదే తరహాలో చేయాలా.. అంతకు మించి చేయాలా అన్నదానిపై చర్చోప చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

**జల్లెడ వడుతున్న పార్టీ బాధ్యులు, ఐప్యాక్ టీం**

నామినేటెడ్ పదవుల భర్తీలో పార్టీ బాధ్యులు, ఐప్యాక్ టీం, ప్రాంతీయ సమన్వయకర్తలు అర్హులైన అభ్యర్దులకోసం జల్లెడ పడుతున్నారు. ఎక్కడ చూసినా నేతల సంఖ్య కోకొల్లలుగా ఉండటంతో ఎవరికి ఎలా న్యాయం చేయాలన్నదానిపై వారు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే ఒక్కో నియోజక వర్గం నుండి 50 మంది వరకూ అర్హుల పేర్లు పరిశీలనలో ఉన్నట్లుగా తెలుస్తోంది. వీరిలో కొంత మందికి పార్టీ పరంగా స్థానం కల్పించడం చేయాలని భావిస్తున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో నియోజకవర్గానికి ఇద్దరేసి చొప్పున అధికార ప్రతినిధులను నియమించాలని, ఆమేరకు ఐప్యాక్ టీంకు రాజకీయాలపట్ల పూర్తి స్థాయి అవగాహన, పదిమందిలోనూ మాట్లాడగలిగే చొరవ ఉన్న నేతల జాబితాలను సిద్ధం చేయమని ఆదేశించారు. ఐప్యాక్ టీం కూడా ఆమేరకు జాబితాలు సిద్ధంచేసి సీఎం వద్దకు పంపింది. ఇప్పటికే నియోజకవర్గాలకు పరిశీలకులుగా పనిచేస్తున్న వారిలో దాదాపు 40 శాతం మందిని మార్చి కొత్తవారికి అవకాశం కల్పించారు. ఆగస్టు మొదటి వారంలో వారితో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి సమావేశమై ఎన్నికల వేళ చేయాల్సిన పనులు, విధివిధానాలపై అవగాహన కల్పించారు.

# వైసిపివి అన్నీ దొంగ సర్వేలే..
## ఫ్యాన్ కి 14 శాతం ఓట్లు కూడా రావన్న చంద్రబాబు




అమలాపురం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీవి దొంగ సర్వేలు అంటూ విరుచుకుపడ్డారు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో నిర్వహించిన మహిళా ప్రగతి కోసం ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైసీపీవి దొంగ సర్వేలు.. వచ్చే ఎన్నికలలో వైసీపీ గెలుపు కలగా జోస్యం చెప్పారు. వైసీపీకి 14 శాతం ఓట్లు కూడా రావన్న ఆయన మహిళలు మోసకారి జగన్‌ను సాగనంపండి అంటూ పిలుపు నిచ్చారు. మహిళా సాధికారతే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిందని తెలిపారు. ప్రతీ ఇంట్లో మహిళలే ఆర్థిక మంత్రి అని, సూపర్ సిక్స్‌లో భాగంగా మహాశక్తికి మొదటిగా ప్రాధాన్యత కల్పించామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు చంద్రబాబు. ఆంధ్రప్రదేశ్ లో జిల్లాకు ఒకటి, కొన్ని జిల్లాలకు ఒకటి కంటే ఎక్కువ మెడికల్ కాలేజీలను తీసుకొచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. మెడిసిన్ తో పాటు పారా మెడికల్ విద్యార్థులకు భవిష్యత్తులో డిమాండ్ పెరుగుతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఆర్థిక సంస్కరణలు వచ్చాక పోటీతత్వం పెరిగిందని చెప్పారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాలేజీలు పెడితే తనను ఎగతాళి చేశారని చంద్రబాబు గుర్తుచేశారు. అయితే, అందులో చదువుకున్న విద్యార్థులు ప్రస్తుతం విదేశాలలో స్థిరపడ్డారని చెప్పారు. ప్రపంచాన్ని జయించే శక్తి మన దేశ యువతలోనే ఉందని చంద్రబాబు తెలిపారు. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే అన్నారు చంద్రబాబు.. 1996 తుపాను సమయంలో కోనసీమ ప్రాంతం విచ్ఛిన్నమయితే.. నా ప్రాణాలను సైతం లెక్క చేయకుండా రాజమహేంద్రవరం కేంద్రంగా సెక్రటేరియట్ ఏర్పాటు చేసి సమస్యలను పూర్తిగా పరిష్కరించామని గుర్తు చేసుకున్నారు.

# విజయవాడలో జగన్ పర్యటన
## హయత్ ప్లేస్ హెూటల్ ప్రారంభం



తాడేపల్లి (అమరావతి) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడలోని గుణదలలో నూతనంగా నిర్మించిన హయత్ ప్లేస్ హెూటల్‌ను శుక్రవారం ప్రారంభించారు. టూరిజం పాలసీలో భాగంగా హయత్ ప్లేస్‌కు ప్రభుత్వ అనుమతినిచ్చింది. టూరిజం పాలసీలో తొలి హెూటల్ నిర్మాణమయ్యింది. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ ... ఈ ప్రాజెక్ట్‌లో మమేకమైన అందరికీ సిఎం శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ ఒక్కటే కాకుండా ఇలాంటి మంచి హెూటల్స్ ఏపీ అంతటా రావాలని ఆకాంక్షించారు. వరల్డ్ టూరిజంలో ఏపీకి ప్రత్యేక స్థానం ఉండాలని సిఎం జగన్ కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఆర్కే రోజా, బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, తానేటి వనిత పాల్గొన్నారు.

# అమేథి బరిలో రాహుల్ గాంధీ..
# వారణాసి నుంచి ప్రియాంక గాంధీ..!




న్యూఢిల్లీ : 2024 లోక్‌సభ ఎన్నికల్లో యూపీలోని అమేధి నుంచి కాంగ్రెస్ నేత, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీ బరిలో దిగుతారని యూపీ కాంగ్రెస్ చీఫ్ అజయ్ రాయ్ పేర్కొన్నారు. అమేధి నుంచి రాహుల్ తిరిగి పోటీ చేస్తే కేంద్ర మంత్రి, బీజేపీ నేత స్మృతి ఇరానీతో ఆయన నేరుగా తలపడతారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్‌పై స్మృతి ఇరానీ 55,000 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. గాంధీ కుటుంబానికి కంచుకోటగా పేరొందిన అమేధిలో రాహుల్ గాంధీని పోటీ చేయించేందుకు 2004లో ఈ సీటును సోనియా గాంధీ ఖాళీ చేశారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ అమేధి, వయనాడ్ లోక్‌సభ స్థానాల నుంచి పోటీ చేయగా వయనాడ్ నుంచి గెలుపొందారు. ఇక ప్రియాంక గాంధీ వారణాసి నుంచి ప్రధాని నరేంద్ర మోదీపై పోటీ చేయాలని భావిస్తే పార్టీ కార్యకర్తలందరూ ఆమె విజయం కోసం శ్రమిస్తారని అజయ్ రాయ్ తెలిపారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లోనూ ప్రియాంక గాంధీ ప్రధాని వారణాసిలో మోదీతో తలపడతారని భావించినా చివరిక్షణంలో వారణాసి నుంచి అజయ్ రాయ్‌ను కాంగ్రెస్ పార్టీ బరిలో దింపింది. 2014 లోక్‌సభ ఎన్నికల్లోనూ అజయ్ రాయ్ మోదీపై పోటీ చేసి ఓటమి చవిచూశారు.

# 225 మంది రాజ్యసభ సభ్యుల్లో 75 మందిపై క్రిమినల్ కేసులు...



న్యూఢిల్లీ : రాజ్యసభలోని మొత్తం 225 మంది సిట్టింగ్ ఎంపీలలో, 75 మందిపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయని, మహిళలకు వ్యతిరేకంగా నేరాలపై నలుగురు ఎంపీలు విచారణను ఎదుర్కొంటున్నారని, వీరిలో అత్యధికంగా బిజెపి ఎంపిలు ఉన్నారని ఓ నివేదిక తెలిపింది. 233 మంది రాజ్యసభ సభ్యులలో 225 మంది నేర వివరాలను విశ్లేషించి, అప్‌డేట్ చేసినట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రీఫామ్స్ (ఏడిఆర్) మరియు నేషనల్ ఎలక్షన్ వాచ్ (న్యూ)లు శుక్రవారం విడుదల చేసిన నివేదికలో పేర్కొన్నాయి. ప్రస్తుతం రాజ్యసభలో ఒక స్థానం ఖాళీగా ఉండగా, మరో ముగ్గురు ఎంపిల వివరాలు అందుబాటులో లేవని తెలిపింది. నాలుగు జమ్మూకాశ్మీర్ స్థానాలపై అనిశ్చితి నెలకొందని వివరించింది.మొత్తం 225 మంది రాజ్యసభ ఎంపిల్లో 75 మంది వివరాలను విశ్లేషించగా.. 33 శాతం మంది ఎంపిలపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు తెలిపింది. రాజ్యసభ సిట్టింగ్ ఎంపిల్లో 18 శాతం మంది (41 మంది) తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయని, ఇద్దరు ఎంపిలపై హత్య కేసులు (ఐపిసి 302) కూడా ఉన్నాయని పేర్కొంది. నలుగురు ఎంపిలపై మహిళలకు సంబంధించిన క్రిమినల్ కేసుల్లో విచారణను ఎదుర్కొంటున్నారు. వీరిలో అత్యధికంగా 23 మంది బిజెపి ఎంపిలు ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. మహారాష్ట్రకు చెందిన 19 మంది ఎంపిల్లో 12 మంది (63శాతం), బీహార్ నుండి 16 మందిలో పది మంది (63శాతం), యుపి నుండి 30 మందిలో ఏడుగురు (23 శాతం), తమిళనాడుకు చెందిన 18 మందిలో (33 శాతం), కేరళకు చెందిన తొమ్మిది మందిలో ఆరుగురు (67 శాతం), పశ్చిమబెంగాల్‌కు చెందిన 16 మందిలో ఐదుగురు (31శాతం) తమ అఫిడవిట్‌లలో తమపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ప్రకటించారు.



## డ్రై డే ఫ్రైడే పాటిద్దాం.. దోమల ద్వారా వచ్చే వ్యాధుల నుంచి కాపాడుకుందాం!

**పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన**



క్షేత్ర స్థాయిలో పర్యటించిన మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్ష్మణరావు

నల్లజర్ల:ప్రజాపాలన ప్రతినిధి: ప్రజారోగ్య పరిరక్షణ కోసం ప్రజల్లో అవగాహన కలిగించేందుకు వైద్య ఉద్యోగుల బృందం శుక్రవారం నల్లజర్ల లో ప్రత్యేకించి పర్యటించింది. ప్రతీ శుక్రవారం జరుగుతున్న డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో వైద్యాధికారి డాక్టర్ తెల్లం గంగాధరరావు ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం మలేరియా సబ్ యూనిట్ అధికారి యేలూరి వెంకట లక్ష్మణరావు నేతృత్వంలోని బృందం పర్యటించింది. ఈ సందర్భంగా వైద్య ఉద్యోగుల బృందం ప్రధానంగా పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కలిగించింది. ఫీవర్ సర్వే, డ్రై డే ఫ్రై డే కార్యక్రమాల పరిశీలన చేస్తూ, దోమలద్వారా వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కార్యమాలను నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మణరావు మాట్లాడుతూ, దోమలు పుట్టకుండా ప్రజలు తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు చేసారు. పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు, డబ్బాలు, టైర్లు,కొబ్బరి బొండాలు, పనికిరాని చెత్తా చెదారాలు లేకుండా చూసుకోవాలన్నారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించిన వైద్య ఉద్యోగుల బృందం ప్రజలతో మమేకమై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు పి సత్యనారాయణ, గ్రామ ఆరోగ్య కార్యకర్త రత్నకుమారి, ఆరోగ్య సహాయకులు జి.వి.వి.ప్రసాద్, టి.వి.రాఘవేంద్రరావు, డి.సుబ్బారావు, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోసానిపై పరువు నష్టం కేసు.. కోర్టుకు హాజరైన నారా లోకేశ్



మంగళగిరి: ప్రజాపాలన ప్రతినిధి: గుంటూరు జిల్లా మంగళగిరి కోర్టుకు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హాజరయ్యారు. వైకాపా నేతలపై వేసిన పరువు నష్టం కేసులో తన వాంగ్మూలం ఇచ్చేందుకు ఆయన వచ్చారు..తనపై తప్పుడు ఆరోపణలు చేసిన ఏపీ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోసాని కృష్ణ మురళితో పాటు సింగలూరు శాంతిప్రసాద్‌పై లోకేశ్ పరువు నష్టం కేసు దాఖలు చేశారు. తాడికొండ మండలం కంతేరులో 14 ఎకరాల పొలాన్ని లోకేశ్ కొనుగోలు చేశారని పోసాని కృష్ణమురళి ఆరోపించారు. ఓ ఛానెల్ నిర్వహించిన చర్చలో సింగలూరు ప్రసాద్ కూడా ఆరోపణలు చేశారు. ఈ కేసుల్లో వీరిద్దరికీ న్యాయస్థానం ద్వారా నోటీసులు పంపినా స్పందించలేదని లోకేశ్ తెలిపారు.

## వైభవంగా సామూహిక వరలక్ష్మీవ్రతాలు..



పిఠాపురం, :ప్రజాపాలన ప్రతినిధి: పిఠాపురం పట్టణంలో స్వయంభు క్షేత్రంగా విరాజల్లుతున్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రావణమాసం మొదటి శుక్రవారం పురస్కరించుకొని ఆలయ అర్చకులు విజయ జనార్ధనా చార్యులు ఆధ్వర్యంలో యూకే కి చెందిన అప్పరి మనోహర్ మరియు స్థానిక భక్తుల సహకారంతో సుమారు 500 మంది మహిళా భక్తులచే పెద్ద ఎత్తున సామూహిక ఉచిత వరలక్ష్మీ వ్రతాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ.. గత ఎనిమిది సంవత్సరాలుగా వేణుగోపాలస్వామి ఆలయంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉచిత వరలక్ష్మీ వ్రతాలు భక్తుల సహకారంతో నిర్వహిస్తున్నామని ఈ శ్రావణ మాసంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు కూడా నిర్వహించేందుకు ఏర్పాటు చేసామని అన్నారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న భక్తులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి సిహెచ్ రామ్మూర్తి, పైండా రమాభాస్కర్ దంపతులు, వేణుగోపాల స్వామి ఆలయ అభివృద్ధి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



**గన్నవరం మండలం కేసరపల్లి exఎంపీటీసీ మరీదు రాంబాబు సతీమణి ex జడ్పీటీసీ ప్రస్తుత కేసరపల్లి 1 ఎంపీటీసీ సభ్యురాలు మరీదు లక్ష్మీదుర్గ తండ్రి గారైన పడమట రామారావు కంకిపాడు మండలం మారేడుమాక గ్రామంలో అకాల మరణం చెందినారు.వారి భౌతికకాయం వద్ద నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన గన్నవరం శాసనసభ్యులు డా.వల్లభనేని వంశీ**

## జిల్లాలలో తక్షణమే రెండో విడత మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశాలకు ఆదేశాలు ఇవ్వండి

**సమాచార జాయింట్ డైరెక్టర్ కు ఏపీఎంపీఏ వినతి**



విజయవాడ : ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా కేవలం 10 జిల్లాలలో మాత్రమే అక్రిడిటేషన్ కమిటీ రెండో విడత సమావేశాలు జరిగాయని, ఇంకా 16 జిల్లాల్లో రెండో విడత మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశాలు జరగవలసి ఉందని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నాయకులు రాష్ట్ర సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ టి కస్తూరి దృష్టికి తీసుకెళ్లారు.సమావేశాలు జరిగిన రెండు జిల్లాలో నేటికి అక్రిడిటేషన్ కార్డ్స్ ఇంకా మంజూరు కాలేదని ఏ. పి.ఎం.పి.ఏ.జాయింట్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లింది. అనేక జిల్లాలలో ఆగస్టు దాటుతున్న అక్రిడిటేషన్ కార్డ్స్ మంజూరు కాక జర్నలిస్టులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ జెడి దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలలో రెండోసారి మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశాలు తక్షణమే జరిగే విధంగా జిల్లాలలోని సమాచార శాఖ అధికారులు తగు చర్యలు తీసుకునేందుకు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా జె. డి.ని కోరారు. అదే విధంగా గత ప్రభుత్వాల హయాంలో ఉన్న పది లక్షల జర్నలిస్టుల బీమా పథకాన్ని తక్షణం పునరుద్ధరించాలని, 20 సం, సంవత్సరాలు పూర్తయిన సీనియర్ జర్నలిస్టులకు నెలకు పదివేలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వానికి, ప్రజలకు నిరంతర%శీ% వారధిగా పనిచేస్తున్న పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, రాష్ట్రంలో అక్రిడిటేషన్ మంజూరైన చిన్న పత్రిక ఎడిటర్లకు తప్పనిసరిగా స్టేట్ బస్ పాస్ మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ జేడీ దృష్టికి తీసుకెళ్లారు.ఏ.పి.ఎం.పి.ఏ. విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ కస్తూరి 16 జిల్లాలలో తక్షణమే మీడియా అక్రిడిటేషన్ సమావేశాలు జరిగేందుకు జిల్లా సమాచార అధికారులకు తగు ఆదేశాలు ఇస్తామని పేర్కొన్నారు. 10 లక్షల జర్నలిస్టుల బీమా పథకాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రభుత్వం సానుకూలతతో ఉందని పేర్కొన్నారు. జాయింట్ డైరెక్టర్ ను కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ రాష్ట్ర కోశాధికారి మత్తి శ్రీకాంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పసుపులేటి చైతన్య, విజయవాడ నగర అధ్యక్షులు తాళ్లూరి అనిల్ కుమార్,ఏ. పి.ఎం.పి.ఏ. నాయకులు ఆర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న గోరుముద్ద తో వికసిస్తున్న విద్యా కుసుమాలు

**కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**



కనిగిరి :ప్రజాపాలన ప్రతినిధి: కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని చింతలపాలెం ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రం తో పాటు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పలు రికార్డులను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో హాజరు తక్కువగా ఉండడాన్ని గమనించిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆయా ద్వారా పిల్లలందరూ అంగన్వాడీ కేంద్రానికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ కార్యకర్త శేషమ్మ ను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో బాలింతలు గర్భవతులకు, చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు. చిన్నారులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అంగన్వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని సరఫరా చేస్తుందని, వాటిని సకాలంలో లబ్ధిదారులకు అందజేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో సమయపాలన పాటించి, సక్రమంగా విధులకు హాజరుకావాలని కార్యకర్తకు, ఆయాకు సూచించారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ చిన్నారులకు పాఠశాలలో చిన్నారులతో కలిసి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు జగనన్న గోరుముద్ద ద్వారా ఎంతో నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకున్నారని, మెనూ ప్రకారం పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు రుచికరంగా ఆహారాన్ని అందజేయాలని మధ్యాహ్న భోజన పథక%శీ% నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు కౌన్సిలర్ ఎర్రబల్లి దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా తరలుతున్న అక్రమ రేషన్ బియ్యం సీజ్



నూజివీడు, ఆగస్టు 19, ప్రజాపాలన ప్రతినిధి:వివిధ ప్రాంతాల నుంచి అక్రమంగా సేకరించిన రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా విజిలెన్స్ పోలీసులు పట్టుకున్నారు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం రావడంతో శుక్రవారం తెల్లవారుజామున నూజివీడు మండలం మీర్జాపురం గ్రామం వద్ద లారీ ఆపి స్వాధీనపరచుకున్నారు. ఇందులో తెలంగాణకు సంబంధించిన రేషన్ బ్యాగులు, ఏలూరు జిల్లా సంబంధించిన రేషన్ బ్యాగులు కనీసం సీల్ తీయనవి ఉండటం విశేషం. ఆంధ్ర, తెలంగాణ సరిహద్దులను ఎంచుకున్న అక్రమార్కులు వివిధ ప్రదేశాల నుండి సేకరించిన బియ్యాన్ని లోడింగ్ చేస్తూ అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా విజిలెన్స్ సిఐ పి శివరామకృష్ణ మాట్లాడుతూ విస్సన్నపేట నుండి రాజమండ్రి అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో మీర్జాపురం గ్రామం వద్ద పిడిఎస్, రెవెన్యూ శాఖల సహకారంతో 16.5 టన్నుల అక్రమ రేషన్ బియ్యాన్ని, వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. తెలంగాణ 55 బ్యాగులు, ఏలూరు జిల్లా 14 బ్యాగులు సీల్ తీన్ బ్యాగులు కాకుండా 261 ప్లాస్టిక్ బ్యాగులతో కలిపి 330 బ్యాగులు లభించినట్లు తెలిపారు. ఈ రేషన్ బియ్యాన్ని విసన్నపేటకు చెందిన పెద్దిరెడ్డి రామచంద్రరావు, శివదిప్ లు విస్సన్నపేట నుండి రాజమండ్రి లోడింగ్ చేసినట్లు లారీ డ్రైవర్ టి సీతారామయ్య అధికారులకు తెలిపాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మరిన్ని దాడులు చేసి పేదలకు అందవలసిన బియ్యం పక్కదారి పట్టకుండా పగడ్బందీ ఏర్పాట్లు చేయనున్నట్లుగా వివరించారు. ఏ ప్రాంతంలోనైనా రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తుంటే అలాంటి వివరాలు తమకు తెలియజేయాలని ప్రజలను కోరారు. ఈ దాడుల్లో పిడిఎస్ డీటీ వెంకటేశ్వరరావు, వీఆర్వో శ్రీరామమూర్తి, విజిలెన్స్ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాకర్ల సురేష్ దానధర్మాలకు హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు




ఉదయగిరి :ప్రజాపాలన ప్రతినిధి: ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ నియోజకవర్గం లో ఎన్టీఆర్ సంజీవిని రథం ద్వారా ఉచిత వైద్య సేవలు, ఉచిత మందుల పంపిణీ, అన్నా క్యాంటీన్, వృత్తి విద్య కోర్సుల శిక్షణ, నిరు పేదలకుపెళ్ళికానుక, చిరు వ్యాపారస్తులకు ఉచితంగా తోపుడు బండ్లు పంపిణీ, వంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న కాకర్ల సురేష్ కు నియోజకవర్గ ప్రజలు హర్షద్వానాలతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 87వ రోజు సంజీవిని ఆరోగ్య రథం వింజమూరు మండలం బొమ్మరాజు చెరువు ఎల్లమ్మ గుడి వద్దకు వచ్చి అనారోగ్య సమస్యలు ఉన్న 110 మందికి ఉచితంగా చికిత్స చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు, 87 మంది కంటి చూపు సమస్యలకు చికిత్స చేయించుకుని ఉచితంగా మందులు తీసుకున్నారు. 115 వ రోజు అన్నా క్యాంటీన్ ద్వారా 620 మంది తమ ఆకలిని తీర్చుకున్నారు.

## ఎన్ఆర్ఐ కువైట్ రెడ్డీస్ అసోసియేషన్ సంస్థ సభ్యులు ఆత్మీయ సమావేశం





అన్నమయ్య జిల్లా : ప్రజాపాలన ప్రతినిధి: రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం పొందులూరు గ్రామం వద్ద వడ్డీ చెంగల్ రెడ్డి ఆధ్వర్యంలోఎన్నారై కువైట్ రెడ్డిస్ అసోసియేషన్ సభ్యులు గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది ఎన్నారై రెడ్డీస్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ 2009 వ సంవత్సరంలో రెడ్డీస్ అసోసియేషన్ సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తెలియజేశారు రెడ్డిస్ అసోసియేషన్ సంస్థ కువైట్ లో ఎవరికి ఏ ఆపద వచ్చినా ముందుండి పోరాడే విధంగా కువైట్ లో రెడ్డీస్ ఎంతో కృషి చేసిందని అలాగే ఇప్పటివరకు కువైట్ లో పేద ప్రజలకు అకమ లేనివారికి, వివిధ సమస్యల వల్ల బాధపడుతున్న వారికి రెడ్డిస్ అసోసియేషన్ తరపున ఇప్పటివరకు కోటి 50 లక్షల రూపాయలు ఖర్చు పెట్టామని ఇలాగే కువైట్ లో మన తెలుగు ప్రజలకు ఏ సమస్య ఉన్న ముందుండి ఆ సమస్యను పరిష్కరించే దిశగా రెడ్డిస్ అసోసియేషన్ సంస్థ ఎప్పుడు కృషి చేస్తుందని రెడ్డిస్ అసోసియేషన్ సభ్యులు తెలియజేశారు మేమందరం ఇలా కలవడం చాలా సంతోషంగా ఉందని ఎప్పుడైనా మేమందరం కువైట్ నుంచి ఇండియాకు వచ్చినప్పుడు ఇలాంటి ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసుకుంటామని అనంతరం మధ్యాహ్నం ఆత్మీయ సమావేశం నిర్వహించి వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని రెడ్డీస్ అసోసియేషన్ సభ్యులు తెలియజేశారు ఈకార్యక్రమంలో రెడ్డీస్ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రావణమాసం శుక్రవారం రోజున చిట్టినగర్ శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని పెద్ద సంఖ్యలో దర్శించుకున్న భక్తులు



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ చిట్టినగర్ లో వేంచేసియున్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం(కొత్త అమ్మవారి) గుడిలో శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భముగా ఉదయాన్నే అమ్మవారి సుప్రభాత సేవ పంచామృత అభిషేకము మరియు విశేషాలంకరణ ఉభయందాతలగోత్ర నామాలతో సహస్రనామార్చన, కుంకుమార్చనలు జరుగుచున్నది. అలాగే నాలుగు శుక్రవారాలు నాలుగు మంగళవారాలు విశేష అభిషేక అర్చనలు అలాగే అమ్మవారికి లక్ష్మీ గణపతిహోమం,చండీహోమం,పౌర్ణమి రోజు 108 కలశలతో అష్టోత్తర అభిషేకము విశేషముగా జరుగును. ఈ రోజు దేవస్థానములో భక్తుల సౌకర్యార్ధం దేవస్థానములో అలంకారములు, ప్రసాదములు, దేవస్థాన కమిటి సభ్యులు దగ్గరుండి పర్యవేక్షించినారు దేవస్థానం ప్రధానఅర్చకులు .అమరలింగేశ్వర ప్రసాద్ శర్మ. సహాయ అర్చకులు .విశ్వనాథ్ శర్మ ఆధ్వర్యంలో పూజలు అత్యంత వైభవంగా జరుగుచ్చున్నవి .ఈ కార్యక్రమములో గౌరవ అద్యక్షులు బెవర సూర్యనారాయణ. కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతురావు. కోశాధికారి. పిళ్ళా శ్రీనివాసురావు. మరియు కార్యవర్గ సభ్యులు కామందుల నరసింహారావు. పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యల పరిష్కారానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి: వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి



చీరాల, ఆగష్టు 18, ప్రజాపాలన : రైతాంగ సమస్యల పరిష్కారానికి, యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణా రెడ్డి , జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ కార్యాలయంలోని స్పందన హాలు నందు, జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా అధ్యక్షతన జరిగిన జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కావూరి రమణా రెడ్డి పాల్గొన్నా రు. ఈ సమావేశంలో చైర్మన్ రమణా రెడ్డి మాట్లాడుతూ, మురుగు కాలవలలో గుర్రపు డెక్క తొలగించేలా, పంట కాలవల మరమ్మత్తులను వెంటనే పూర్తిచేసేలా, యుద్ధప్రాతిపదికన తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. చీరాలలో రైతాంగ సంక్షేమానికి, వారి అభ్యు న్నతికి, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్సిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ లు చేస్తున్న కృషిని వివరిస్తూ, రైతుల సమస్యల పరి ష్కారానికి ముందుంటారని ప్రశంసించారు. రైతులు ఎదుర్కొంటున్న ఇతర పలు ఇబ్బందులను కలెక్టర్ కు వివరించారు. కషాయం తయారీకి సంబంధించిన, పలమనేజర్ యంత్ర పరికరాలు లేకపోవటం వలన, కషాయాలు రైతులకు అందించలేకపోతున్నామని, ప్రకృతి వ్యవసాయం వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కలెక్టర్ అక్కడున్న అధికారులతో మాట్లాడి, మండలానికి ఒక యంత్రాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, జిల్లా సభ్యులు పులి వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ అవగాహనా తరగతుల్లో శనివారం (19-08-23) ప్రత్యేక ప్రసంగం ఉదయం 9నుంచి 10 గంటల వరకు

**సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు**



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి ఆగష్టు.18: సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యం లో "డిప్లొమా ఇన్ జర్నలిజం" కోర్సు విద్యార్థులతో పాటు, రాష్ట్రం లోని వర్కింగ్ జర్నలిస్టులకు నిర్వహిస్తోన్న ఆన్ లైన్ అవగాహనా తరగతుల్లో భాగంగా ఈ శనివారం (19-08-23)న , ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా నియంత్రణ పర్యవేక్షణ కమీషన్ పూర్వ సభ్య కార్యదర్శి డాక్టర్ ఎన్. రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక ప్రసంగం ఇవ్వ నున్నారని ఆ సంస్థ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. "ఉన్నత విద్య – ఫీజు నియంత్రణ, రీయింబర్స్మెంట్" అనే అంశం పై శనివారం ఉదయం 9నుంచి 10 గంటల వరకు డాక్టర్ ఎన్. రాజశేఖర్ రెడ్డి ప్రసంగిస్తారని ఆ ప్రకటన లో చైర్మన్ పేర్కొన్నారు. "డిప్లొమా ఇన్ జర్నలిజం" కోర్సు విద్యార్థులు, వర్కింగ్ జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ గా తాము అధ్యక్షత వహిస్తామని, కోర్సు కోఆర్డినేటర్ ఎల్.వి.కె. రెడ్డి, పరిచయ కర్తగా వ్యవహరిస్తారని చైర్మన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## వైభవంగా నాగ సత్యమ్మ అమ్మవారికి గాజుల అలంకారం



జగ్గయ్యపేట :ఆగస్టు 18 ప్రజా పాలనప్రతినిధిపట్టణ సమీపంలోని విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ మైన్స్ వద్ద గల నాగసత్యమ్మ అమ్మవారి ఆలయంలో శ్రావణ శు క్రవారం సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు గా జులతో అలంకారం నిర్వహించారు. శ్రావణమాసం మొదటి శు క్రవారం పురస్కరించుకొని ఉదయం అ మ్మవారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గాజులతో ప్రత్యేక అలంకారం చేశారు. ఈ కార్యక్రమంలో జేఎల్ఎం ఇన్చార్జ్ బి యు వి ఎన్ రా జు ఉద్యోగ ప్రముఖులు పి ఆర్ కె రాజు జే వి ఎస్ డి ప్రసాద్ కోటేశ్వరరావు ప్రముఖులు శేషావతారం, కా లేశ్వరరావు తదితరులు పెద్ద సంఖ్యలో మహిళా భ క్తులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించండి: ఎమ్మెల్యే ఉదయభాను

జగ్గయ్యపేటఆగస్టు18ప్రజాపాలనప్రతినిధిపట్టణంతో పాటుగా



నియోజకవర్గ అభివృద్ధికి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు.శు క్రవారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు అ ధ్యక్షతన జరిగిన కౌన్సిల్ అత్యవసర సమావేశంలో ఉదయభాను పాల్గొన్నారుఈ సందర్భంగా ఉదయ భాను మాట్లాడుతూ పట్టణంలో జరుగుతున్న అభి వృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు.ఇ ప్ప టికే పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చే పట్టామని తెలిపారునూతనంగా హైవే బస్టాండు ఏ ర్పాటు,టిటిడి కళ్యాణ మండపం,ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుచేయడంజరుగుతుందని తెలిపారు.డిసెంబర్ నాటికి టిడ్కోగృహాలు లబ్ధిదారులకు అందిస్తామన్నా రు.

# సీఎం వైఎస్ జగన్‌తోనే సెంట్రల్ అభివృద్ధి

## రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సెంట్రల్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 28, 31, 32 వ డివిజన్లలో రూ. 58.70 లక్షల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డితో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు–నేడు ప్రదర్శన ద్వారా కాలనీలలో జరిగిన ప్రగతిని స్థానికులకు వివరించారు. అనంతరం మల్లాది విష్ణు మాట్లాడుతూ సీఎం జగన్ నేతృత్వంలో సెంట్రల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. ప్రతి వార్డులోను ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించిందని చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వచ్చిన నిధులతో అనేక పనులు పూర్తి చేసినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి కేవలం శంకుస్థాపనలకే పరిమితమైతే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శంకుస్థాపనలు చేసిన నెలల వ్యవధిలోనే ఆ పనులు పూర్తి చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానిదేనని మల్లాది విష్ణు అన్నారు.స్వచ్ఛ సర్వేక్షణ్ లో విజయవాడ నగరం ప్రస్తుతం మూడో స్థానంలో ఉందని, తొలి స్థానమే లక్ష్యంగా కృషిచేస్తున్నట్లు వివరించారు. నగరాన్ని చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దడంలో ప్రజల సహాయ సహకారాలు ఎంతో ముఖ్యమని తెలియజేశారు.డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి మాట్లాడుతూ నగర ప్రజలకు అవసరమైన అన్ని వసతులను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పార్టీలకతీతంగా అన్ని వార్డులలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యమిస్తూ రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థలను ప్రాధాన్యత క్రమంలో నిర్మిస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తూ ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. లి32 వ డివిజన్ కార్పొరేటర్ చన్నగిరి రామ్మోహన్ రావు మాట్లాడుతూ..లి గత రెండు మూడేళ్లలో డివిజన్ కనీవినీ ఎరుగని రీతిలో పురోగతి సాధించిందని తెలిపారు. ప్రాంత అభివృద్ధికి ఎమ్మెల్యే మల్లాది విష్ణు గారు ఎంతగానో సహకరిస్తున్నారని వెల్లడించారు. సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లిన వెంటనే.. కౌన్సిల్ లో తీర్మాణం చేసి ఆమోదింపజేస్తుండటం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో డీఈ(ఇంజనీరింగ్) గురునాథం, కార్పొరేటర్ వీరమాచనేని లలిత, కోఆప్షన్ సభ్యురాలు గుండె సుభాషిణి, 28వ డివిజన్ వైసీపీ ఇంఛార్జి కనపర్తి కొండా, 32వ డివిజన్ ఇంఛార్జి గుండె సుందర్ పాల్, నాయకులు పెనుమత్స సత్యం, ఒగ్గు గవాస్కర్, అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులసమస్యలు పరిష్కరించాలి: కమల



జగ్గయ్యపేటఆగస్టు 18 ప్రజాపాలనప్రతినిధిమం డలపరిధిలో చిలకల్లు, తొర్రగుంటపాలెం, వేదాద్రి, ఆటో నగర్, జగ్గయ్యపేట, బలుసుపాడు గ్రామాల్లో సంతకా ల సేకరణలో భాగంగా శుక్రవారం కరపత్రాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చిల్లకల్లు వి ద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద ఎ.కమల మా ట్లాడుతూ విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ విద్యుత్ ఉద్యోగులు కాంట్రాక్ట్ కార్మికులు, రాష్ట్ర ప్రభుత్వానికి అనేకసార్లు విన్నవించుకుని వి నతి పత్రాలు అందజేసిన పట్టించుకోకపోవడంతో ద శలవారీగా, ఆందోళ పోరాటాలకు సిద్ధమయ్యారని తె లిపారు. ప్రభుత్వం కార్మికుల సమస్యల పట్ల మొండి గా వ్యవహరించడం సరైంది కాదన్నారు. వారి చేస్తు న్న ఆందోళన పోరాటాలకు కార్మికుల తరపున సిఐటి యు ఎప్పుడు అండగా ఉ ంటుందన్నారు. పవర్ జే ఏ సి రాష్ట్ర ప్రభుత్వంతో ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికు లకు తెలియజేయకుండా, , పవర్ జేఏసీ ఒప్పందం చేసుకోవటం చట్ట వ్యతిరేకమని ఆ ఒప్పందాన్ని ఉ ద్యోగ, కార్మికులు అంగీకరించడం లేదని, తక్షణమే కా ర్మిక శాఖ అధికారులు జోక్యం చేసుకొని కార్మికుల స మస్యలు పరిష్కారం అయ్యే దిశగా చర్యలు చేపట్టా లన్నారు.విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు రివర్స్ పి.ఆర్ అమలు చేసి, కాంటాక్ట్ కార్మికుల్ని రెగ్యులర్ చేయా లని డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్ట్రంలో కాం టా క్ట్ కార్మికులకు 40,000 జీతం ఇస్తుంటే,మన రాష్ట్రం 21,000 రూపాయల వేతనం మాత్రమే అందజేస్తుంద న్నారు.ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు కార్మికులందరూ ఐక్యమై ఉద్యమించాల ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కా ర్యదర్శి షేక్ గౌస్ మియా, జె. ఏసు రత్నం, ఐ.ఎస్ రా జు, ఎస్.కె .నాగుల్ మీరా, ఎస్కే రహీం, పి పి.కృష్ణ, కె. దినేష్, యం.వెంకటేశ్వర్లు, బి.మోహన్ రావు, ఎం. ర వి తదితర విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# దిగవల్లిలో అగ్నిప్రమాదం

**కట్టుబట్టలతో నిలిచిన దళిత కుటుంబం**



నూజివీడు, ఆగస్టు 19, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు మండలం పడమట దిగవల్లి గ్రామంలో అగ్నిప్రమాదం సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈనెల 16వ తేదీన సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో గ్రామంలోని ఆటో కార్మికుడు తొమ్మంద్రు బాలస్వామికి చెందిన ఇల్లు అగ్నికి ఆహుతి అయ్యింది. బాలస్వామి ఆటో కిరాయికి, బాలస్వామి సతీమణి ప్రవల్లిక సమీపంలోని రమణక్కపేట గ్రామంలో టైలరింగ్ ట్రైనింగుకు వెళ్ళింది. తిరిగి వచ్చి చూసేసరికి ఇల్లు మొత్తం పూర్తిగా దగ్ధమై కనిపించడంతో చేసేదిలేక అచేతనంగా పడి ఉంది. సమీపములోని వారంతా వచ్చి నీళ్ళు చిమ్మి మంటలను అదుపు చేసినట్లు స్థానికులు తెలిపారు. బాధితురాలు ప్రవల్లిక మాట్లాడుతూ ఇంటిలోని వంట గ్యాస్ సిలిండర్ పేలలేదని, విద్యుత్ వైర్లు క్రమ పద్ధతిలోనే ఉన్నాయని, కేవలం కుట్రపూరితంగా కావాలని తమ ఇంటిని తగులు పెట్టారని వాపోయింది. ఇటీవల తరచూ తమతో తగవుల్లాడే దుబ్బాకు ముత్తయ్య, దుబ్బాకు మోజేష్, దుబ్బాకు రమేష్, దుబ్బాకు బాలస్వామి, దుబ్బాక జోజి అనే వ్యక్తులు తమ ఇంటిని అన్యాయంగా తగులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసిన పెద్దగా స్పందించలేదని తెలిపింది. కట్టుబట్టలతో రోడ్డుపై నిలుచున్న తమను అటు ప్రభుత్వం, ఇటు అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ ఆదుకోలేదని బాధ్యత కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఈ సంఘటనకు కారకులైన దోషులను కఠినంగా శిక్షించి, తమ కుటుంబానికి న్యాయం చేయాలని బాధితులు తెలిపారు. ప్రభుత్వం నుండి అందవలసిన సహాయం తక్షణమే అందించాలని కోరారు.

## నేడే రాష్ట్రస్థాయి ప్రజా గాయకులచేత గద్దరన్నకు పాటల నీరాజనం




విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి: ప్రజా యుద్ధ నౌక గద్దర్ నీ స్మరిస్తూ గద్దరన్నకు పాటల నీరాజనం అనే కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం 6..గంటలకు విజయవాడ నగరంలోని హనుమంతరాయ గ్రంథాలయంలో నిర్వహిస్తున్నట్లు రంగం ప్రజా సాంస్కృతిక వేదిక రాష్ట్ర కార్యదర్శి ప్రజా గాయకులు రంగం రాజేష్ తెలిపారులి.ఆంధ్ర రాష్ట్రంలో ఇప్పటికే ప్రజా గాయకులుగా పేరుందిన కళాకారులు, ఉద్యమ గాయకులులి,ఈ ఆలాపనలో గద్దర్ వేషధారణతో పాటలు పాడతారని నృత్యాలు చేస్తారని తెలిపారు. తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేసిన గద్దర్ చిరస్మరణీయుడని అన్నారులి. గద్దర్ రచించి పాడిన పాటలు గద్దర్ గారి పై వచ్చిన పాటలను ఈ కార్యక్రమంలో కళాకారులు గోసి గొంగళి గజ్జులు గట్టి ధూమ్ ధామ్ గా ఆడతారని తెలియజేశారు. లిసాయంత్రం 6 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని 9 ఇంటికల్లా ముగిస్తుందని గద్దర్ అభిమానులకు ప్రజా పాటల ప్రేమికులు కవులు కళాకారులు సాహిత్యవేతలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## చిల్లబోయినపల్లిలో గృహిణి హత్య



నూజివీడు, ప్రజాపాలన ప్రతినిధి: ముసునూరు మండలం చిల్లబోయినపల్లి గ్రామంలో గృహిణి ఓలేటి నాగమణి (35) అనే మహిళ గురువారం అర్ధరాత్రి వేళ హత్యకు గురైంది. మృతురాలు నాగమణి తలపై, శరీరంలోని ఇతర భాగాలపై బలమైన గాయాలు కనిపించడంతో హత్యగానే బంధువులు అనుమనిస్తున్నారు. మృతురాలి భర్త రవీంద్ర హత్య చేసి ఉంటాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకొని డి.ఎస్.పి అశోక్ కుమార్ గౌడ్, రూరల్ సీఐ ఆర్ అంకబాబు, ఎస్సై కుటుంబరావు కేసు దర్యాప్తు చేపట్టారు. వివాహేతర సంబంధం అనే అనుమానంపై విస్తృతంగా దర్యాప్తు చేస్తున్నారు.

హత్య ఘటనపై విస్తృత దర్యాప్తు:

ముసునూరు మండల పరిధిలోని చిల్లబోయినపల్లి గ్రామంలో గృహిణి హత్య కేసులో దర్యాప్తు వేగవంతం చేస్తున్నట్లు డి.ఎస్.పి అశోక్ కుమార్ గౌడ్ వెల్లడించారు. చిల్లబోయినపల్లి గ్రామంలో గృహిణి ఓలేటి నాగమణి (35) హత్యకు సంబంధించి దర్యాప్తు వేగవంతంగా కొనసాగిస్తున్నట్లు నూజివీడు డిఎస్పి ఈ అశోక్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. అన్ని ఆధారాలు సేకరించే పనిలో భాగంగా డాగ్ స్క్వాడ్ రంగంలోకి దింపారు. వివాహేతర సంబంధంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు ప్రాథమిక సమాచారం ద్వారా తెలుస్తోందన్నారు.మృతురాలి భర్త రవీంద్ర పై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేసినట్లుగా తెలిపారు. అన్ని కోణాలలో దర్యాప్తు చేపట్టి త్వరితగతిన అసలు నిందితులను అరెస్టు చేయడం జరుగుతుందని డీఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. నూజివీడు రూరల్ సిఐ ఆర్ అంకబాబు, ముసునూరు ఎస్సై కుటుంబరావు లు కేసు దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలియజేశారు. గృహిణి హత్య సంఘటనకు సంబంధించి నూజివీడు డివిజన్ ప్రాంతంలో తీవ్ర సంచలనంగా మారింది.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

**సంపాదకీయం**

శనివారం 19, ఆగష్టు 2023

# మణిపూర్ టీజర్ మాత్రమే.. ఐమాక్స్ సినిమా ముందుంది!

మణిపూర్, హర్యానా - ఒకచోట క్రైస్తవులు, ఇంకోచోట ముస్లింలు. మతమైనారిటీలను వేధిస్తుంటే హిందూ ఓటుబ్యాంకు ధృవీకరణ చెంది ఎన్నికల్లో బీజేపీకి విజయాన్ని సాధించిపెడుతోంది. ముస్లింలనేకాదుబీ క్రైస్తవుల్ని కూడ వేధిస్తామని 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రచారం చేసి మూడోసారి ప్రధాని అవ్వాలని నరేంద్ర మోదీ సిద్ధం అవుతున్నారని అందరికీ తెలుసు. అసలు స్కెచ్ ఇంతకన్నా చాలా పెద్దది. మణిపూర్ చతురస్రాకారంలో వుంటుంది. నాలుగు సరిహద్దుల్లోనూ ఎత్తైన కొండలుంటాయి, మధ్యలో లోయ. రాజధాని ఇంఫాల్ కూడ లోయ ప్రాంతంలో వుంటుంది. రాష్ట్రంలో మెజారిటీ సామాజికవర్గంగా భావించే మెయితీలు లోయలోనే వుంటారు. మైనారిటీలుగా భావించే కుకీ జో తెగలు రాష్ట్రం చుట్టు వున్న కొండ ప్రాంతాల్లో వుంటారు. కుకీ జో ల మాతృభాష మిజావు. ఇంగ్లీషు ధారాళంగా మాట్లాడుతారు. అంతేకాదుబీ హిందీని వ్యతిరేకిస్తారు. వాళ్ళు క్రైస్తవులు కావడం మాత్రమేగాక, ఉత్తర భారతదేశంలో ఉంటూ హిందీని దూరంగా వుంచడం కూడ సంఘపరివారానికి చిరాకు కల్పించే అంశం. ఈశాన్య రాష్ట్రాల్లోని ఎస్టీలకు దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు వుంటాయి. 'సానుకూల వివక్షను' సద్వినియోగం చేసుకున్న కుకీ జో, నాగ తెగలు క్రమంగా ప్రభుత్వ యంత్రాంగంలో కీలకస్థానాలకు చేరుకున్నారు. ఈ తెగల అభివృద్ధిని చూసి మెయితీలు ఈర్ష్యా ద్వేషాలను పెంచుకున్నారు. ప్రస్తుత చట్టాల ప్రకారం అటవీ భూముల మీద సమస్త అధికారాలు కుకీ జో, నాగ తదితర తెగలవి. అక్కడ మెయితీలు భూములు కొనడానికి వీల్లేదు. అటవీ భూములపై మెయితీలకు హక్కు దక్కాలంటే వారికి ఎస్టీ హొదానివ్వాలి. అదే సామాజికవర్గానికి చెందిన ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ఈ దిశగా ప్రయత్నాలు మొదలెట్టడం, మణిపూర్ హైకోర్టు తదనుగుణంగా ఉత్తర్వులు జారీ చేయడంతో హింసాత్మక సంఘటనలు ఆరంభమయ్యాయి. ఈశాన్య రాష్ట్రాల్లో ప్రజలు తమను భిన్న జాతులుగా భావిస్తారుగానీ, భారతీయులమని అనుకోరు. చాలామంది ఆధార్ కార్డ్ కూడ తీసుకోరు. ఆధార్ కార్డు తీసుకుంటే తమను భారతీయుల జాబితాలో పడేస్తారని వాళ్ళు భయపడతారు. కశ్మీర్ లోయలోనూ ఇలాగే వుంటుంది. కశ్మీర్ లోయ ప్రజలంతా తాము ఒకే జాతి వాళ్లమని భావిస్తారు. తమ భూభాగాన్ని సగం పాకిస్తాన్, సగం ఇండియా ఆక్రమించుకున్నాయనే భావనతో వుంటారు. కుకీ జోలు మాత్రమే కాదు ఈశాన్య రాష్ట్రాల్లోని గిరిజనులంతా సాధారణంగా శాంతి కాముకులు. ఇతరులు తమ జోలికి వస్తే మాత్రం ఉగ్రులైపోతారు. సాంప్రదాయకంగా వాళ్ళు సైనిక జాతి (%ఝొతీతీఱశీతీ ఎతీఱఅఎవ / మీఫ్తీఱఖ్రీ ఎతీఱఅఎవ%). ఆయుధాలు వాడడంలో నేర్పరులు. హైకోర్టు ప్రకటన వెలువడగానే మణిపూర్ ప్రభుత్వం ముందు జాగ్రత్తగా కుకీ జోల నుండి లైసెన్సు ఆయుధాలను స్వాధీనం చేసుకుంది. మరో వైపు మెయితీలు పోలీసు స్టేషన్ల నుండి 6 వేల ఆయుధాలను ఎత్తుకుపోయారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు పోలీసులే మెయితీలకు ఆయుధాలను సరఫరా చేశారనే మాట మణిపూర్‌లో పెద్ద ప్రచారంలో వుంది. పోలీసులు తోడుగావున్నా, ఆయుధాలు చేతిలోవున్నా తగిన శిక్షణలేని మెయితీలు వాటిని ఉపయోగించుకోవడంలో విఫమయ్యారు. ఆ అసహనంతో కుకీల ఇళ్లను తగులబెట్టారు, మహిళల్ని చెరచారు. మరోవైపు, కుకీ జోలు తమ యుద్ధ నైపుణ్యంతో నాటు తుపాకులతోనే మెయితీల మీద భీకరంగా ప్రతిదాడి చేశారు. చూరచందాపూర్ జిల్లాలోని కుకీ జో మహిళలు, పిల్లలు పక్క రాష్ట్రమైన మిజోరంకు శరణార్థులుగా వెళ్ళిపోయారు. కుకీ జో పురుషులు ఇంటికొకరు చొప్పున స్వచ్ఛంద సైనిక దళంగా మారి వంతుల వారీగా ప్రతిదాడి సాగిస్తే, దానిని తట్టుకోవడం మెయితీలకు సాధ్యం కాలేదు. శరణార్థులుగా వచ్చిన కుకీ జోలను మిజోరంలోని మిజోలు అక్కున చేర్చుకున్నారు. ప్రభుత్వ అంచనా ప్రకారం 40 వేల మంది కుకీ జోలు మిజోరంకు తరలివచ్చారు. శరణార్థుల కోసం మిజోరం రాజధాని నగరం ఐజ్వాల్‌లో ఇటీవల లక్షమంది సంఘీభావ యాత్ర జరిపారు. కుకీ జోలు, మిజోలు ఒకే తల్లి బిడ్డలుగా భావిస్తారు. మణిపూర్ ప్రభుత్వానికి కుకీ జోలు వద్దనుకుంటే చూరచందాపూర్ తదితర జిల్లాలను తమకు ఇచ్చేయాలనీ, తాము 'గ్రేటర్ మిజోరం' ఏర్పాటు చేసుకుంటామని మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్)కు చెందిన మిజోరం ముఖ్యమంత్రి జోరంథంగా కొత్త నినాదాన్ని ముందుకు తెచ్చారు. ఆయన ప్రస్తుతం ఎన్డీఏలో వున్నారు. ఉమ్మడి పౌరస్మృతి విషయంలో ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంతో విభేదిస్తున్నారు. మొన్నటి స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగంలో మణిపూర్ హింసమీద తీవ్రంగా మాట్లాడారు. ఎన్డీయేకు తమది అంశాలవారీ మద్దతు మాత్రమేనని ప్రకటించారు. ఇక 'గ్రేటర్ మిజోరం' అంశాన్ని ముందుకు తెస్తే మోదీ, అమిత్ షాలకు రాజకీయంగా కొత్త సమస్యలు తప్పవు. మణిపూర్‌కు ఉత్తరాన వున్న నాగాలాండ్ రాష్ట్రంలోనూ అనేక కొత్త పరిణామాలు వేగంగా చోటు చేసుకుంటున్నాయి. మణిపూర్ ఉత్తరాన వుండే కాంగ్ పోక్పీ , సేనాపతి జిల్లాల్లో కుకీ జోలు, నాగాలు వుంటారు. ఈ రెండు తెగల మధ్య 1984లో కొన్ని ఘర్షణలు జరిగాయి. అందులో కుకీ జోలు ఎక్కువగా నష్టపోయారు. దానికి గుర్తుగా వాళ్ళు ప్రతి సంవత్సరం ఒక రోజు బ్లాక్ డే నిర్వహిస్తుంటారు. అయితే ఇప్పటి పరిస్థితి వేరు. ఆదివాసీ తెగల మధ్య ఐక్యత పెరుగుతోంది. ప్రస్తుత మెయితీ-కుకీ జోల ఘర్షణలో నాగ తెగ తటస్థంగా వుంటోంది. కుకీ జోలకు ఇప్పుడు నాగ తెగ సహకారం అవసరం. కుకీ జోలు బ్లాక్ డేను విరమిస్తున్నట్టు ఒక ప్రకటన చేస్తే చాలు వాళ్లను అన్ని విధాలుగా ఆదుకోవడానికి నాగాలాండ్ ముఖ్యమంత్రి నైపియూ రియో సిద్ధంగా వున్నారు. ఆయన ఇప్పటికే ఆదివాసులు, క్రైస్తవుల్ని ఉమ్మడి పౌరస్మృతి నుండి మినహాయించాలని అమిత్ షాతో చర్చలు జరుపుతున్నారు. మరోవైపు, బ్లాక్ డేను విరమించడానికి కుకీ జోలు కూడ సిద్ధంగా వున్నారు. నాగాలు కుకీ జోలు ఏకమైతే మణిపూర్ లోయలోని మెయితీలకు మరిన్ని కష్టాలు వస్తాయి. కోల్‌కతా నుండి మణిపూర్ వెళ్ళే రోడ్డు మార్గం నాగాలాండ్ మీదుగా వెళుతుంది. ఆ మార్గాన్ని నాగాలు కుకీ జోలు అడ్డుకుంటే మణిపూర్ లోయకు సరఫరాలన్నీ ఆగిపోతాయి. అప్పుడు, ఎయిర్ లిఫ్ట్ ఒక్కటే శరణ్యం. కేంద్ర ప్రభుత్వానికి మణిపూర్‌లోని అటవీ ప్రాంతం - కొండప్రాంతం కావాలి. కుకీ జోలను అక్కడి నుండి తరిమేయాలి. ఆ ప్రాంతాన్ని అస్మదీయ కార్పొరేట్లకు ధారదత్తం చేయాలి. దానికోసం మెయితీలను పావులుగా వాడింది. వాళ్ల ప్లాన్-ఏ విఫలం అయింది. అయితే, వాళ్ల దగ్గర ప్లాన్-బి కూడ ఉంది. మణిపూర్ మంటల మీద ప్రధాని మోదీజీ నెలల తరబడి మౌనం వహించడం మీద చాలా కథనాలు వచ్చాయి. వారు ప్లాన్-బి అయిన అటవీ భూముల (పరిరక్షణ) సవరణ బిల్లు - 2023ను రూపొందించే పనిలో వున్నారు. ఈ బిల్లును పార్లమెంటు ఇటీవలే ఆమోదించింది. దేశ సరిహద్దుల నుండి వంద కిలోమీటర్ల లోపు భూముల్ని వ్యూహాత్మక ప్రాజెక్టుల కోసం వాడుకోవచ్చు అనేది ఈ సవరణ చట్టంలో కీలక అంశం.

# మణిపూర్ మంటల నేపథ్యాన్ని ఆనాడే చెప్పిన అంబేద్కర్



మణిపూర్ మారణకాండ గిరిజనులపై జరుగుతున్న అత్యాచారాలు, మహిళలను నగ్నంగా ఊరేగించిన సిగ్గుపడే ఘట్టాలు వీటన్నింటిమీద ప్రధానమంత్రి 80 రోజులు నోరు విప్పక పోవడానికి కారణం ఏమిటని ప్రతిపక్షాలు నిలదీయడమే కాక పార్లమెంట్‌లో ఈ విషయంలో అవిశ్వాస తీర్మాణం పెట్టేవరకు వెళ్ళాయి. ముఖ్యంగా ప్రపంచమంతా ఈ ఆఘాయిత్యాలను జూలై 19న బయటకు వచ్చిన వీడియో ద్వారా వీక్షించింది. మరీ ముఖ్యంగా సుప్రీంకోర్టు మణిపూర్ ఘటనలో ముఖ్యపాత్ర వహించిన మణిపూర్ పోలీసులు ఘోరంగా విఫలమయ్యారని, మణిపూర్ పోలీస్ డైరెక్టర్ జనరల్‌ను ఈ నెల 7వ తేదీన స్వయంగా సుప్రీంకోర్టుకు హాజరు కావాలని ఆదేశించింది. పోలీసులు ఇద్దరు మహిళలపై అత్యాచారం జరిగిన తర్వాత కూడా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడంలో ఎందుకు జాప్యం చేశారనే దాన్ని గురించి సుప్రీంకోర్టు అడిగింది. సుప్రీంకోర్టు ఇటీవల అనేక విషయాల్లో రాజ్యాంగేతర శక్తిగా ప్రభుత్వం నడుస్తుందని హెచ్చరిస్తూ వస్తుంది. క్రీస్తుపూర్వం ఆరవ శతాబ్దం నుంచి క్రీస్తు శకం నాలుగో శతాబ్దం వరకు అంటే భారతదేశంలో10 శతాబ్దాలు వర్ధిల్లిన బౌద్ధాన్ని కర్కశంగా అణచి వేసిన హిందూ మతోన్మాదమే ఇప్పుడు క్రైస్తవుల్ని అన్య మతంగా పేర్కొంటూ వారి మీద దాడులు చేస్తుంది. ఆర్ఎస్ఎస్ హిందూ మతోన్మాద సాయుధ ఉగ్రవాద చర్యలు చేయడంలో భాగంగా మహాత్మా గాంధీని హత్య చేసేదాకా వెళ్ళింది. బౌద్ధుల్ని, జైనుల్ని, ముస్లింలను, క్రైస్తవులను అణచివేయడం ద్వారా, హత్యలు చేయడం ద్వారా, భయభ్రాంతులను చేయడం ద్వారా మతవ్యాప్తిని చేసుకోవాలనేది ఆర్ఎస్ఎస్ వ్యూహం. క్రైస్తవ మతం శాంతియుతంగా ప్రవహించటంలో హిందూ మతోన్మాదులకు అంతర్గతంగా సవాలు విసురుతున్నట్టు మనకు అర్థమవుతుంది. కుకీల అటవి భూముల్ని మెయితీలకు కట్టబెట్టి అడవిపై ఆధిపత్యం వహించాలనేది కూడా మరొక వ్యూహం. ముఖ్యంగా కుకీలు అడవి సంపదనంతా రక్షిస్తూ వచ్చారు. అడవి సంపదలో ప్రధానంగా గ్రానైట్, ప్లాటినం మెటల్స్, ఎలిమెంట్స్, నికెల్, కాపర్, బొగ్గు, పెట్రోలియం, సిమెంటు ఇంకా ఎంతో విలువైన ఖనిజ సంపదను వారు భారతదేశానికి ఒక ఘన నిక్షేపంగా కాపాడుతూ వచ్చారు. ఇంతేగాక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రకారం గిరిజనులకు చట్టపరమైన, రాజ్యాంగపరమైన హక్కులు ఉన్నాయి. ఈ హక్కుల ప్రకారం అక్కడ మైనింగ్‌ను దోపిడి చేయడానికి కార్పొరేట్ శక్తుల అవకాశం లేదు. అందుకే వాళ్ళు విధ్వంసానికి పూనుకున్నారు. ఈ విధ్వంసం వెనుక మత భావాలతో పాటు, మతోన్మాదుల, కార్పొరేట్ శక్తుల ఐక్య దోపిడీ విధానం ఉంది. గీతా ప్రెస్‌లో భగవద్గీతను కార్పొరేట్ శక్తుల ధన సహాయంతో కోట్ల ప్రతులు ముద్రించి హత్యలు చేయడం, ఆదిమజాతులను తుసుమాడటం హిందువుల ధర్మమని నమ్ముతున్నారు. ఈ రోజున ఈశాన్య రాష్ట్రాలు భారతదేశానికి ఆయువులు. ఈశాన్య రాష్ట్రాల్లో భారత ఉపఖండం మూలాలు ఉన్నాయి. ఈ భారతదేశాన్ని జయించిన ఆర్యులు, కుషానులు, అరబ్బులు, తురుష్కులు ఎవరూ కూడా ఈశాన్యాన్ని ముట్టుకోలేకపోయారు. తాకట్టులోకి భారతదేశం వెళుతున్నప్పుడు కూడా ఈశాన్యం తన్నుతాను కాపాడుకుంది గిరిజనుల పోరాటాల వల్ల సంపాదనను కాపాడుతుంది. మణిపూర్‌లో భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘించడానికి క్రైస్తవులపై హిందూ మతోన్మాదం దాడి చేయడానికి వెనకాడడం లేదు. అది ప్రపంచమంతా అర్థం చేసుకుంది నిజానికి హిందూ మతోన్మాదులు ముస్లింల మీద, క్రైస్తవుల మీద, బౌద్ధుల మీద, జైనుల మీద చేస్తున్న దాడులు వెనక మొత్తం భారతదేశాన్ని హిందువులు గుప్పెట్లో తీసుకోవాలని, భారతదేశ వనరులన్ని కార్పోరేట్ శక్తులకు ధారాదత్తం చేసి తద్వారా డబ్బు సంపాదించి మిగిలిన జాతులన్నింటిని ధ్వంసం చేయాలనే భావన మనకు కనిపిస్తుంది. నిజానికి గిరిజనులు అక్కడ ఎందుకు క్రైస్తవులైనారు? వారు క్రైస్తవులు అవ్వడం వలన వారికి కలిగిన లాభం ఏమిటి? అక్కడ గిరిజన పిల్లలు ఎక్కువ మంది ఈ రోజు అన్ని సెంట్రల్ యూనివర్సిటిలో చదవగలుగుతున్నారు అంటే ఇంగ్లీషు విద్యను చదవడానికి క్రైస్తవ మతాన్ని వారు ఆశ్రయించారు. ఆర్.ఎస్.ఎస్. ముస్లింలకు మాత్రవే వ్యతిరేకం కాదు, అది తప్పకుండా దళితులకు, గిరిజనులకు శత్రువు. మణిపూర్ హింస గురించి బి.జె.పి పార్టీలోనే వ్యతిరేకత పెల్లుబికింది. బి.జె.పి. ఎం.ఎల్.ఏ. పోలిన్ లాల్ హోకిప్ మహిళలను నగ్నంగా ఊరేగించడం మీద తీవ్ర ఆక్షేపణ తెలిపారు. ఈ సందర్భంగా మణిపూర్‌లో చెలరేగుతున్న హింస కేవలం శాంతిభద్రతల సమస్య కాదని, దీని వెనుక భారీ కుట్ర ఉన్నదని ఆ రాష్ట్ర అధికార పార్టీ బి.జె.పి. ఎమ్మెల్యే పోలిన్‌లాల్ హోకిప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మహిళల నగ్న వీడియో బయటకు రాకుంటే ప్రధానమంత్రి మోదీ అసలు మాట్లాడేవారే కాదన్నారు. హింస మొదలైనప్పుడే సమస్యను చెప్పుకునేందుకు ప్రధాని అపాయింట్‌మెంట్ అడిగామని, ఇప్పటికి కలిసేందుకు ఆయన అంగీకరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హింసకు మెయితే మిలిషియాతో పాటు పోలీసులూ కారణమని విమర్శించారు. మణిపూర్‌లో ఏం జరుగుతున్నదో ప్రధానికి గానీ, కేంద్ర హోంమంత్రికి గానీ తెలియదని ఒక మీడియా సంస్థకు ఆయన తెలిపారు. కుకీలపై మెయితే మిలిషియా గ్యాంగులతోపాటు పోలీసులు కూడా దాడులు చేస్తున్నారని హోకిప్ వెల్లడించారు. "మణిపూర్‌లో శాంతిని నెలకొల్పడంలో జోక్యం చేసుకోవాలని కోరుతూ గిరిజన రచయితలు సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి లేఖ రాశారు. 26 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన 86 మంది గిరిజన రచయితలు ఈ లేఖపై సంతకాలు చేశారు "సువిశాలమైన, సాంస్కృతిక వైవిధ్యం కలిగిన దేశానికి రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి రాష్ట్రంలో శాంతిని నెలకొల్పేందుకు సహాయం చేయాలి" అని దేశంలోని కోట్లాది మంది గిరిజనుల తరుపున ఆల్ ఇండియా ఫస్ట్ నేషన్స్ (స్వదేశీ, ఆదివాసీ) రచయితల సదస్సు సభ్యులు లేఖలో విజ్ఞప్తి చేశారు. గత రెండు నెలలుగా మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాకాండ పట్ల దేశవ్యాప్తంగా ప్రజలు, తాము దిగ్భ్రాంతి చెందామనీ, విచారం వ్యక్తం చేస్తున్నామని గిరిజన దుస్థితికి సంబంధించి మే 4 నాటి వీడియో ఒకటి గత వారం విడుదలైంది. ఇద్దరు కుకీ గిరిజన మహిళలను బందీలుగా చేసి, క్రూరంగా హింసించారు. ఇది భారతదేశంలోని 700కు పైగా గిరిజన సంఘాలను మాత్రమే కాకుండా మొత్తం పౌర సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొన్నారు. దేశంలోని ఆదివాసీ సాహితీవేత్తలమైన తాము ఈ హీనమైన, అమానుష చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. గిరిజన మహిళలపై క్రూరమైన దాడికి పాల్పడిన ప్రత్యక్ష, పరోక్ష నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ క్రమం నుండి మనం పరిశీలించినపుడు ఆర్.ఎస్.ఎస్. దేశంలోని మూలవాసుల పునాదులు కూల్చే పెద్ద ప్రయత్నంలో వుంది. హిందూ



మతోన్మాదంతో వూగిపోతుంది. రాజ్యాంగాన్ని ప్రతి నిముషం ఉల్లంఘించి రాజ్యాంగేతర శక్తిగా అవతరిస్తుంది. ఈ సందర్భంగా అంబేద్కర్ తమ కుల నిర్మూలనలో గిరిజనుల స్థితి గురించి, పాలకవర్గాల వైఖరి గురించి ఆనాడే ఇలా చెప్పారు. తమ నాగరికత కొన్ని వేల సంవత్సరాల నాటిదని గొప్పలు చెప్పుకొనే ఈ దేశంలో ఈ ఆదిమవాసులు ఈనాటికీ ప్రాచీన కాలంనాటి దుర్భర అనాగరిక పరిస్థితిలోనే నివసిస్తున్నారంటే ఏమనాలి? కాని ఇది మాత్రం నగ్న సత్యం. ఇన్ని వేల సంవత్సరాలుగా ఈ దురదృష్టవంతులు నాగరికులు కాలేకపోవడం ఒక్కటే కాక ఇందులో కొందరు దుష్టవృత్తుల నవలంభించే దుస్థితికి దిగజారి నేరస్త జాతులు (క్రిమినల్స్)గా పరిగణించబడుతున్నారు. కోటి ముప్పై లక్షల మంది, నాగరికత మధ్య బ్రతుకుతూ అనాగరిక ఘోర దుస్థితిలో ఉండిపోవడం! పైగా వంశపరంపరగా నేరస్తులుగా బ్రతకడం! దీనికి హిందువులు సిగ్గయినా పడకపోవడం! ప్రపంచంలో ఎక్కడా లేని విచిత్ర పరిస్థితి ఇది. ఈ లజ్జాకరమైన పరిస్థితికి ఏమిటి కారణం? ఈ ఆదిమవాసుల్ని నాగరికులుగా మార్చడానికి, గౌరవప్రదమైన వృత్తులు చేపట్టేలాగ చేయడానికి అసలు ప్రయత్నమే జరగలేదు. ఎందువల్ల? బహుశ, వాళ్ళ అనాగరిక స్థితికి జన్మసిద్ధమైన బుద్ధిమాంద్యమే కారణమని చెప్పడానికి హిందువులు ప్రయత్నించవచ్చు. ఆదిమవానులు తరతరాలుగా అనాగరికులుగానే ఉండిపోవడానికి కారణం తామేననీ ఒప్పుకోకపోవచ్చు. వాళ్లకు నాగరికత నేర్పడానికి గాని, వైద్య సహాయం మొదలైన వాటిద్వారా వాళ్ళను సరిదిద్దడానికి గాని, వాళ్ళను సంస్కరించి మంచి పౌరులుగా తయారు చేయడానికి గాని తాము ఏ మాత్రమూ ప్రయత్నించకపోవడమే ఆదిమవాసుల అనాగరిక స్థితికి కారణమని హిందువులు అంగీకరించకపోవచ్చు. ఈనాడు ఈ ఆదిమవాసుల కోసం ఒక క్రైస్తవ మిషనరీ ఏమి చేస్తున్నదో అదే ఒక హిందువుడు చెయ్యదలచాడనుకొందాం. అయితే అలా చెయ్యగల్గి ఉండేవాడా? చెయ్యగల్గి ఉండేవాడు కాదనే నా ఉద్దేశం. ఆదిమవాసుల్ని నాగరికుల్ని చెయ్యడం అంటే వాళ్ళను నీవాళ్ళుగానే భావించడం. వాళ్ళ మధ్య నివసించడం, వాళ్ళలో ఒక సహానుభూతిని పెంపొందించడం, క్లుప్తంగా చెప్పాలంటే, వాళ్ళను ప్రేమించడం, హిందువుడికి ఇది అంతా ఎలా సాధ్యమవుతుంది. హిందువుడి జీవిత పరమార్థం అంతా, హిందువుడి తాపత్రయం అంతా, తన కులాన్ని భద్రంగా కాపాడుకోవడం. కులం హిందువుడికి అమూల్య సంపద. ఏది ఏమైనాసరే తన కులాన్ని కాపాడుకోవడమే హిందువుడి పరమలక్ష్యం. వేదకాలంనాటి అసహ్యకర అనార్యుల యొక్క అవశేషాలైన ఆదిమవానులతో సంపర్కం పెట్టుకోవడమంటే హిందువుడు తన కులాధిక్యతను పోగొట్టుకోవడమే కదా! పతిత మానవజాతిపట్ల తన బాధ్యత ఎటువంటిదో హిందువుడికి బోధించడం సాధ్యం కాదని కాదు. కాని పతిత మానవజాతిపట్ల తనకెంత బాధ్యత ఉన్నదనుకొన్నా తన కులాన్ని నిలుపుకోవడంలో తనకున్న బాధ్యతను మాత్రం అధిగమించలేదు. ఎట్టి పశ్చాత్తాపము, సిగ్గూ, చింతా లేకుండా హిందువుడు తన నాగరికత మధ్యలో అనాగరికులను అనాగరికులుగానే ఉండిపోనిస్తున్నాడంటే అందుకు నిజమైన కారణం కులమే. ఒకనాడు కులాధిపత్యంతో విర్రవీగిన ఈ శ్రేణులు ఇప్పుడు మాకు కూడా రిజర్వేషన్లు ఇవ్వండి అని అర్రులు చాస్తున్నాయి. రిజర్వేషన్‌ల వ్యతిరేక పోరాటం చేసినవారే దళితుల గిరిజనుల హక్కులు కాలరాయాలని చూసన్తున్నారు. అంబేద్కర్ ఎస్.సీలకు, ఎస్.టి.లకు కల్పించిన రాజ్యాంగ హక్కుల మీద రిజర్వేషన్ వ్యతిరేక హిందూ మతోన్మాదులు పెద్ద ఎత్తున దాడులు చేస్తున్నారు. ప్రధానమంత్రి ఇంతవరకు మణిపూర్ గడ్డమీద అడుగు పెట్టకపోవడం పార్లమెంట్‌లో ప్రతిపక్షాలను ఎగతాళి చేస్తూ మాట్లాడటం ఆశ్చర్యంగా వుంది. ఎందుకు? ప్రధానమంత్రి సమస్య మీద మాట్లాడకుండా తప్పించుకుంటున్నారనే విషయంలో విస్తుపోతున్నారు. ఇప్పుడు భారతదేశాన్ని రక్షించుకోవడానికి డా॥బి.ఆర్.అంబేద్కర్ చెప్పిన మార్గం శిరోధార్యం. అంబేద్కర్ ఆనాడే ఇలా అన్నారు. "బడా వ్యాపార సంస్థలు రాజకీయాలలో ప్రవేశించి, ఎన్నికలను ప్రభావితం చేస్తున్నాయి. వీరి ద్వారా ఎన్నికైన ప్రతినిధులు, ఆయా వ్యాపార సంస్థలకు లాభాలను సంపాదించడానికే పాటుపడుతున్నారు. భీష్ముడు, ద్రోణుడు కౌరవుల ఉప్పు తిన్నందుకు యుద్ధం ఎవరి పక్షాన చేశారో మనకు బాగా తెలుసు. "భారతదేశంలోని అంటరాని వారి సహాయంతోనే వారు బ్రిటీష్ వారు అధికారంలోకి వచ్చారు. కానీ అధికార పదవులన్నీ అగ్రకుల హిందువులకు ఇచ్చి, అంటరాని వారికి ఏ విధమైన జీవనోపాధి లేకుండా చేశారు." అంటరాని వారికి ఆంగ్లేయులు ఎంతో ద్రోహం చేశారు. ఆ క్రమంలో అంబేద్కర్ ఈ దేశ స్వభావాన్ని అర్థం చేసుకొన్నాడు. ఈ దేశాన్ని పాలించిన అన్ని పాలక వర్గాలు దళిత గిరిజనులను అణగద్రొక్కాయి. ఈనాడు అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో భారతదేశాన్ని తిరిగి నిర్మించే స్ఫూర్తితో ముందడుగు వేద్దాం. చరిత్రలో నడవడం కాదు, చరిత్రను మారుద్దాం. ఈ క్రమంలోనే డా॥బి.ఆర్.అంబేద్కర్ మార్గంలో దళితుల, ఆదివాసీల, స్త్రీల రక్షణ కోసం ప్రజాస్వామ్య లౌకికవాద సోషలిస్టు భావజాలంతో వున్న వారందరం కలసి ఏక కంఠంతో పోరాటం ఈ యుగం సంకేతం.

**డా॥ కత్తి పద్మారావు**
**దళిత ఉద్యమనేత**
**9849741695**

## కొఠారి సేవలు మరువలేనివి



గుడివాడ : రాష్ట్ర హమాలిస్ ఫెడరేషన్ (ఏఐటియుసి) మాజీ ప్రధాన కార్యదర్శి కొఠారి నరసింహారావు 23వర్ధంతి గుడివాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ సెంటర్ నందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణముఠా వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి దుంపల నరసింహారావు మాట్లాడుతూ కార్మిక నేత కొఠారి నరసింహారావు కార్మికులకు పక్షపాతిగా ఉంటూ అనేక సమస్యలపై పోరాడి కార్మికులందరికీ ప్రయోజనం చేకూర్చారన్నారు. కార్మికులకు నేటికీ ఆయన పోరాడి సాధించిన అనేక హక్కులు నేటికి అములు అవుతునయన్నారు. ఆయన పోరాటపటిమను ఆయన ఆశయాలను సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మారావు, శ్రీను, జని, అనిల్, రాంబాబు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## చదరంగం పోటీలలో త్రివేణి విద్యార్థికి మొదటి బహుమతి



గుడివాడ : ఇటివల ఎన్‌టిఆర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన గుడివాడ స్కూల్స్ అసోసియేషన్ ఓపెన్ టోర్నమెంట్‌లోని చెస్ పోటిలలో గుడివాడ త్రివేణి విద్యార్థి కొన్నె మోక్షజ్ఞ ప్రథమ బహుమతి సాధించడం అభినందనీయమాని పాఠశాల డైరెక్టర్ ఎన్.శివశంకర్ అన్నారు. శుక్రవారం స్థానిక పాటిమిద గల త్రివేణి పబ్లిక్ స్కూల్ మెక్షజ్ఞను పాఠశాల యాజమన్యం ఘనంగా సత్కరించారు.

## హర్‌ఘర్ జల్ కార్యక్రమం పూర్తిస్థాయిలో పూర్తి చేసిన శేరివేల్పూరు సర్పంచ్ మేడేపల్లి



గుడివాడ : భారత ప్రభుత్వంచే హర్ ఘర్ జల్ కార్యక్రమం పూర్తిస్థాయిలో అమలుపరిచినందుకు భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో ఆగస్టు 15వ తేదీన ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున ఎంపిక అయిన శేరివేల్పూర్ సర్పంచ్ మేడేపల్లి ప్రభాకర్‌ను ఘనంగా సత్కరించారు. శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శేరివేల్పూరు గ్రామ సర్పంచ్ మేడేపల్లి ప్రభాకరరావుని ఎంపిపి గద్దె పుష్పరాణి, జడ్‌పిటిసి గోళ్ళ రామకృష్ణ, ఎంపిడివో వెంకటరమణ ఘనంగా సత్కరించారు. మండలంలో జల్ జీవన్ మిషన్ మిషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపిస్తూ కృష్ణాజిల్లా నుండి ఎంపిక అయిన ఒకే ఒక గ్రామంగా శేరివేల్పూరుని నిలిపినందుకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఇ అట్లూరి వెంకటేశ్వరరావు ను, ఉత్తమ ప్రతిభ అవార్డులను అందుకున్న ఇఓపిఆర్‌డి డి.వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కె.ఆనుల, ఎంజిఎన్‌ఇజిఎస్ ఇసి ఆర్.జి.రామకృష్ణలను ఘనంగ సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రూరల్ మండలఅధ్యక్షులు మట్టా జాన్‌విక్టర్, పార్టీ నాయకులు గద్దె రాము, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రావణశుక్రవారం ప్రత్యేక పూజలు

### ఆకట్టుకున్న అమ్మవారి విశేషాలంకరణ



వేటపాలెం, ఆగష్టు 18, ప్రజాపాలన : వేటపాలెం ఆణుమల్లి పేటలో వేంచేసియున్న, శ్రీ మహాలక్ష్మమ్మ చెట్టు మందిరం వద్ద, మొదటి శ్రావణశుక్రవారం ప్రత్యేక పూజలను, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారిని, పసుపు కుంకుమలతో, అంగరంగ వైభవంగా విశేషంగా అలంకరించి, భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అమ్మవారికి పసుపుపూసి, భక్తి పారవశ్యంతో కుంకుమ దిద్ది, అందరికీ శుభం కలగాలని, శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మహిళావిభాగం అధ్యక్షురాలు చుందూరు రాజ్య లక్ష్మి, కోడూరి కోటేశ్వరమ్మ, ప్రత్తి అనంత లక్ష్మి, చుందూరు తులసి, కోడూరి రాజేశ్వరి, మంజుల, రమాదేవి, జవ్వాజి లక్ష్మి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరం నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించండి

### కలెక్టర్ ను కోరిన శాసనసభ్యులు వల్లభనేని వంశీ మోహన్



మచిలీపట్నం కలెక్టరేట్: ఆగస్ట 18, ప్రజాపాలన :గన్నవరం నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించాలని గన్నవరం శాసనసభ్యులు వల్లభనేని వంశీ మోహన్ జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును కోరారు.కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ లను కలసి గన్నవరం నియోజకవర్గ పరిధిలోని సమస్యలను వివరించారు. ప్రధానంగా కేసరపల్లి బ్రిడ్జి నిర్మాణం, మల్లవల్లి గ్రామ ప్రజలకు ఇళ్ల స్థలాలు, తెంపల్లి గ్రామంలో మంచినీటి పైపులైన్ నిర్మాణం వంటి పనుల సమస్యలకు పరిష్కారంపై వారు చర్చించారు. గన్నవరం మండలంలోని కేసరపల్లి వద్ద సుమారు 3,500 మందికి జగనన్న లేఔట్లలో ఇళ్ల స్థలాలను ప్రభుత్వం మంజూరు చేసిందని, అయితే ఆ స్థలాలకు ఇళ్ల నిర్మాణ సామాగ్రిని తీసుకు వెళ్లేందుకుగాను సరియైన అప్రోచ్ రోడ్డు లేకపోవటంతో రూ.3 కోట్ల వ్యయంతో బ్రిడ్జి నిర్మాణానికి అంచనాలు రూపొందించడం జరిగిందని గన్నవరం శాసనసభ్యులు వివరించారు. అందుకు ప్రతిపాదించిన నిధులను పెంచి బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం లేదా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించేందుకు సర్వే, ఇరిగేషన్, గుడివాడ ఆర్డీవో, హౌసింగ్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ విభాగాలు అక్కడి పరిస్థితులను ఉమ్మడి సర్వే చేసి రిపోర్టును సమర్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అదేవిధంగా మల్లవల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ కు భూములు ఇచ్చిన ఆ గ్రామ ప్రజల ప్రతి రేషన్ కార్డుదారునికి రూ.యాభై వేలతో పాటు ఎకరానికి రూ.7.5 లక్షల చొప్పున పరిహారం చెల్లించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. సేకరించిన 14 వందల ఎకరాలలో 13 వందల ఎకరాలను ఎస్టేట్స్ కు కేటాయించారని, మిగిలిన వంద ఎకరాలలో ఆ గ్రామ ప్రజలకు స్థలాలను ఇచ్చేందుకుగాను, భూమిలేని వారికి మాత్రమే అనే నిబంధన కాకుండా ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలను మంజూరు చేయవలసిందిగా ఆయన కలెక్టర్ ను కోరారు. గతంలో ఇచ్చిన ప్రభుత్వ జీవోను మార్పు చేసి స్థలాలను మంజూరు చేసేందుకు కృషి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.తెంపల్లి గ్రామంలో రూ.36 లక్షల వ్యయంతో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికి నీటి కొళాయి కనెక్షన్ ఇచ్చేందుకు చేపట్టిన పైపులైను నిర్మాణ పనులు కోర్టు కేసు వల్ల నిలిచిపోయాయని ఎమ్మెల్యే తెలుపగా, ఈ నెల 25వ తేదీన ఆ సమస్యకు సంబంధించిన కేసు ఉపసంహరణ కానున్నదని, వచ్చేనెల మొదటి వారంలో పైపులైను నిర్మాణానికి టెండర్లు పిలిచేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో గుడివాడ డివిజన్ ఆర్డీవో పి.పద్మావతి, ఇరిగేషన్ ఎస్ఈ ప్రసాద్ రావు, పంచాయతీరాజ్ ఎస్ఈ విజయకుమారి, ఎన్టీఆర్ జిల్లా ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటరమణ, గన్నవరం తహసిల్దారు నరసింహారావు, తెంపల్లి గ్రామ సర్పంచ్ కొలుసు శిరీష, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్లపాడు మండలం ఉన్నవ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పొలాలను సందర్శించిన డిపిఎం కె . అమల కుమారి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 18 (ప్రజా పాలన ప్రతినిధి) ఎడ్లపాడు మండలం ఉన్నవ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో వేసిన ప్రతి పొలాలను డి పి యం కె అమల కుమారి సందర్శించారు . శుక్రవారం ప్రతిఫలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అమల కుమారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంలో రాజీ లేని సూత్రాలు తప్పకుండా ఆచరించాలని అన్నారు. ప్రతి పంటలో అంతర పంటగా ఆరువరులకు ఒక వరుస కంది వేసుకోవాలని అన్నారు. మొదటి కలుపు తీసిన తర్వాత అనగా 25 రోజుల తర్వాత ఆకు కూరలు మరియు దుంప జాతి పంటలు అయినా ఉల్లి క్యారెట్ బీట్రూట్ మొదలైనవి వేసుకోవచ్చు నాటిన 45 రోజులకు సొర బీర వంటి తీగ జాతి కూరగాయ విత్తనాలను సాళ్లలో నాటుకోవాలి. సరిహద్దు పంటలుగా సజ్జ జొన్న మొక్కజొన్న వంటి పంటలు పొలం చుట్టూ నాలుగు వరుసలో నాటాలి. ఎర పంటలు ఏడు ఆముదం మొక్కలు, 400 బంతి మొక్కలు ఎకరా పొలంలో నాటుకోవాలి. ఈ విధంగా అంతర పంటలు ఎరపంటలు సరిహద్దు పంటలు వేసుకోవడం ద్వారా మిత్ర పురుగులు ఆకర్షించి శత్రువుల ఉధృత పెరగకుండా చేస్తాయి. అంతేకాక అంతర పంటల నుంచి రైతుకు ఆదాయం కూడా వస్తుంది. ప్రత్తి నాటిన పది రోజుల తర్వాత ఒక ఎకరా పొలంలో 30 నుంచి 40 వరకు పసుపు, తెలుపు, మరియు నీలం రంగు జి గురు పూసిన అట్ట లు పొలాల్లో పెట్టుకోవలెను. ఈ విధంగా పెట్టుకోవడం ద్వారా రసం పీల్చే పురుగుల నుండి పంటను కాపాడుకోవచ్చు. ప్రతి నాటిన 20 నుంచి 30 రోజులకు ఎకరాకు 8 చొప్పున లింగాకర్షక పుట్టాలని పెట్టుకోవాలి. ఇలా పెట్టుకోవడం వల్ల గులాబీ రంగు పురుగు ఉనికిని గమనించి తగిన చర్యలు చేపట్టవచ్చును. ప్రతి పంట విత్తిన తర్వాత 25 రోజుల నుంచి 30 రోజుల వివిధలో ఐదు సార్లు ద్రవ జీవామృతం పారించాలి. ఇలా చేయడం వల్ల రసాయనకు ఎరువులు వాడవలసిన అవసరం ఉండదు. ఈ విధంగా ప్రకృతి వ్యవసాయ విధానంలో పలు పంటలు అంతర పంటలు వేసుకొని తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో , అడిషనల్ డీపీఎం నీ ప్రేమ రాజు, ఉన్నవ ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇంచార్జ్ పరమాత్మల కోటేశ్వరమ్మ, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎపియుడబ్ల్యూజె 67వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



గుడివాడ : పాత్రికేయుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేసేది ఒక్క ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఎపియుడబ్ల్యూజె) అని సీనియర్ పాత్రికేయులు కోమరవోలు లక్ష్మణరావు అన్నారు. ఎపియుడబ్ల్యూజె 67వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను గుడివాడ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని సీనియర్ పాత్రికేయులు ఆంధ్రజోతి విలేకరి కోమరవోలు లక్ష్మణరావును పెద్దకాలువ సెంటర్‌లోని అయన స్వగృహంలో దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్‌ను కట్ చేసారు. తొలుత యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుడివాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గూడపాటి రాజు మాట్లాడుతూ ఎన్నో వ్యయప్రయాసలను ఎదుర్కొంటూ నిరంతరం ప్రజాసమస్యలను వెలికితీసి అధికారుల దృష్టికి తీసుకువెళ్ళటమే కాకుండా ప్రజాచైతన్యాన్ని కల్పించటంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించటంలో ఎపియుడబ్ల్యూజె ముఖ్యభూమిక పోషించిందన్నారు. లక్ష్మణరావు 40ఏళ్ల నుండి విలేకరి వృత్తిలో కొనసాగుతు అందరి మన్ననలు పొందరన్నారు. యువ పాత్రికేయులు అయనను అదర్శంగా తీసుకుని ముందుకు నడవలన్నారు. సన్మాన గ్రహీత లక్ష్మణరావు మాట్లాడుతూ పాత్రికేయులందరూ ఐక్యమత్యంతో ప్రజాసమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో జిల్లా కార్యవర్గ సభ్యులు పాత శ్యామ్, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు చాట్రగడ్డ విజయ్‌ప్రసాద్, ప్రెస్‌క్లబ్ కార్యదర్శి యమ్.డి.జబీవుల్లా, యూనియన్ సభ్యులు ఓలేటి రాజేష్, గూడపాటి గోపాలకృష్ణ, కనపర్తి సురేష్‌బాబు, ఎం.ఎం ముఖర్జీ, దారం ఉపేంద్ర, జోసఫ్ తంబి, కుమార్, పలువురు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే చంటిబాబు




గోకవరం ఆగస్టు 18 ప్రజాపాలన: గోకవరం మండలంలోని తిరుమల పాలెం గ్రామంలో శుక్రవారం సాయంత్రం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటిబాబు తిరుమలయపాలెం గ్రామంలో తిరుగుతూ గ్రామంలో సమస్యలన్నిటిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆ సమస్యలను పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. గ్రామంలో త్రాగనీరు సమస్య అధికంగా ఉందని అదే విధంగా గ్రామంలో రోడ్లు డ్రైన్లు నిర్మించాలని నిర్మించాలని పలువురు విజ్ఞప్తి చేశారు. తిరుమలాయపాలెం గ్రామంలో 25 లక్షల రూపాయలు వేయడంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు పాటి రాంబాబు తాసిల్దార్ డి సుగుణ ఎండిఓ పద్మజ్యోతి పలువురు అధికారులు పాల్గొన్నారు. పలువురు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేషనల్ లెవెల్ రైపిల్ షూటింగ్ పోటీలకు ఎంపికైన జడ్పిటిసి తనయుడు దాసరి వరుణ్ దొర



గోకవరం ఆగస్ట్ 18 ప్రజా పాలన: ఇటీవల కేరళలో జరిగిన రైఫిల్ షూటింగ్ సౌత్ విభాగంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తరఫున విజయం సాధించి నేషనల్ లెవెల్ షూటింగ్ పోటీలకు ఎంపికైన గోకవరం జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్ తనయుడు దాసరి వరుణ్ దొర విజయం పట్ల గోకవరం మండలంలో పలువురు అభినందనలు వ్యక్తం చేశారు. దాసరి వరుణ్ దొర రైఫిల్ షూటింగ్లో జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం సాధించాలని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు. గోకవరం మాజీ సర్పంచ్ దాసరి చినబాబు. గోకవరం మాజీ సొసైటీ ప్రెసిడెంట్ దాసరి తమ్మన్న దొర. మాజీ ఎంపిటిసి వర్శాల ప్రసాద్. పులపర్తి బుజ్జి .మాజీ జెడ్పిటిసి గుల్ల ఏడుకొండలు. పాలూరి బోసు బాబు ఆకాంక్షించారు.

## వైసిపి తీర్థం పుచ్చుకున్న బిజెపి నాయకులు



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్. ఏర్పేడు మండలం మాధవ మాల గ్రామ సర్పంచ్ కరిముల్లా అతని మిత్రబృందంతో గ్రామంలోని బిజెపి నాయకులు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. వారిలో శ్రీరాములుసురేష్, దిన ఆచారి, టి భాస్కర్, టి ముని రెడ్డి ,టీ మునిశేఖర్ రెడ్డి, తదితరులు అందరు వైసీపీలో చేరారు. ఈ శుభ సందర్భంగా ఏర్పేడు వైసిపి ఇన్చార్జి కిషోర్ కుమార్ రెడ్డి గారు వారికి కండువా కప్పుతు రాబోయే ఎన్నికల్లో మీరందరూ ఖచ్చితంగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని మళ్లీ గెలిపించుకొని ఘన విజయం సాధించుకుంటారని భావిస్తున్నానని, మీకు ఎలాంటి సహాయ సహకారాలు నేను అందిస్తానని ,గ్రామానికి కావలసిన సదుపాయాలు సమకూరుస్తానని హామీ ఇచ్చారు.

## బాలికలందరూ భవిష్యత్తులో మంచిగా చదువుకోవాలి



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్. ఏర్పేడు మండలం పల్లం గ్రామ సచివాలయంలో బాలివాహాలు కిషోర్ బాలల యొక్క ప్రాముఖ్యతను గురించి సిడిపిఓ కృష్ణ మంజరి మాట్లాడుతూ బాలికలందరూ భవిష్యత్తులో మంచిగా చదువుకొని చక్కగా సమాజంలో రాయించాలని వారికి సహాయ సలహాలు సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పేడు మండల కోఆర్డినేటర్ శిరీష మాట్లాడుతూ బాలికలు ఆటపాటలతో పాటు, సంఘంలో క్రమశిక్షణగా మెలగాలని ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు లోను కాకూడదని ,బాలికలందరూ తమ యొక్క లక్ష్యాన్ని నిర్ణయించుకుని దానికోసం పోరాడాలని, పల్లం గ్రామ పంచాయతీ సెక్రెటరీ గోపి మాట్లాడుతూ బాలికలు భవిష్యత్తులో ఆటపాటలతో పాటు మంచిగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విసిపిసి ,వాలంటీర్లు, ఏఎన్ఎం మొదలవారి పాల్గొన్నారు.

# కోన ఉంటే వైసిపి కోలుకోవడం కష్టమే..!

### బాపట్లలో వైసిపి అభ్యర్థిని మార్చకపోతే టిడిపికి ఘన విజయం

### వైసిపి అభ్యర్థి రెడ్డి సామాజిక వర్గం అయితే గెలిచే అవకాశాలు ఎక్కువ



బాపట్ల: అభివృద్ధి పనులన్నీ అవినీతి మయమే అధికమవుతున్న వైసిపి నేతలలో అసంతృప్తి వైసిపి పట్ల సంతృప్తి కోన రఘుపతి పట్ల అసంతృప్తి చేతులారా బాపట్లను టిడిపికి ఇస్తారా? వైసిపి కాండేట్ మారుస్తారా? అనేక సంక్షేమ పథకాలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశిష్ట ప్రజాదరణ పొందుతున్న, బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే తీరుతో పార్టీ ప్రతిష్ట మంట కలిసిపోతుంది అధికారంతో ఉన్న ఎమ్మెల్యే కాబట్టి, పైకి వ్యక్తం చేయక లో లోపలే కీలక వైసిపి నేతలే తీవ్ర అసంతృప్తి తో రగిలిపోతున్నారు రాబోయే ఎన్నికలలో వైసిపి అభ్యర్థి తిరిగి ప్రస్తుత ఎమ్మెల్యే కోన రఘుపతి అయితే గట్టెక్కడ కష్టం మేనని చేతులారా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నరేంద్ర వర్మకు విజయాన్ని అందించడమే అవుతుందని, వైసీపీ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,ఏ అన్ని సామాజిక వర్గాలలోనూ అసంతృప్తి కోన సామాజిక వర్గం వారితో సహా, అన్ని సామాజిక వర్గాలలోను ఎమ్మెల్యే తీరుపై అసంతృప్తి ఉంది. ఈసారి వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే కోన రఘుపతి మళ్లీ నిలబడితే గెలిపించే ప్రసక్తే లేదంటూ అధిక శాతం సామాజిక వర్గీయులు పరోక్షంగా స్పష్టం చేస్తున్నారు. రెడ్డి సామాజిక వర్గం అయితే గెలిచే అవకాశాలు ఎక్కువ రాబోయే ఎన్నికల్లో వైసిపి తరుపు అభ్యర్థి రెడ్డి సామాజిక వర్గం వారైతే, టిడిపి అభ్యర్థి నరేంద్ర వర్మ కాకుండా, గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం బాపట్ల నియోజకవర్గం పరిధిలోని రాజకీయ పరిస్థితులు అనుసరించి వైసిపి పట్ల ప్రజల్లో అభిమానం ఉన్న వైసీపీ ఎమ్మెల్యే తీరు పట్ల నేతలతో పాటు అన్ని సామాజిక వర్గాల ప్రజలు అసంబృతి ఉండటంతో కోన గెలుపుకు సాధ్యపడే అవకాశాలు లేవు అడుగేస్తున్న వైసిపి అధినేత మాజీ డిప్యూటీ స్పీకర్ బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి పై పార్టీ నేతల్లో అధికమవుతున్న అసంతృప్తి వైసిపి అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి వెళ్లిందని విశ్వాసనీయ సమాచారం. దీంతో అధినేత జగన్ సైతం ఆచితూచి అడుగులు వేస్తూ, వ్యాహాత్మకంగా వ్యవహరిస్తున్నారు ఇప్పటికీ బాపట్ల నియోజకవర్గం పరిధిలోని కీలకమైన రెడ్డి సామాజిక వర్గ నేతలతో సంప్రదించినట్లు తెలిసింది, టిడిపి నియోజక వర్గ ఇన్చార్జి నరేంద్ర వర్మ ప్రజల్లో వివిధ కార్యక్రమాలతో సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్నారు. పార్టీ కార్యక్రమాలను మొక్కుబడిగా నిర్వహిస్తున్న వైసిపి ఆశించిన స్థాయిలో స్పందన లేకుండా చేతికిల పడిపోయింది. వైసిపి పై అభిమానం ఉన్న నాయకులు ప్రజలు సైతం సమస్యలను సావధానంగా విని పరిష్కరించే ఎమ్మెల్యే కావాలి, ఎమ్మెల్యే కోణాలపతి కనీసం పట్టించుకోరు, నరేంద్ర వర్మ లాంటివారు ఎమ్మెల్యే అయితే బాగుంటుందని వ్యక్తిగతంగానే నరేంద్ర వర్మ వైపే అధిక శాతం ముగ్గు చూపుతున్నారు. ఇటీవల వైసిపి నిగ వర్గాల వారు సమాచారాన్ని, వైసిపి అధిష్టానానికి చేరవేశారని తెలిసింది. మారుస్తారు వదిలేస్తారు వేచి చూడాల్సిందే. త్వరలో నియోజకవర్గాల వారిగా, స్వయంగా వైసిపి అధినేత జగన్ నిర్వహిస్తున్న సమీక్షలో బాపట్ల నియోజకవర్గం కూడా ఉంది పార్టీలో కీలక నేతలు తొలుత కోన రఘుపతి తో చర్చించిన తర్వాత, అధినేత సమీక్షిస్తారని విశ్వాసనీయ సమాచారం. రాబోయే ఎన్నికలలో వైసిపి అభ్యర్థి మారుస్తారో..., లేక ఒక్క బాపట్ల నియోజకవర్గం కదా అని టిడిపికి వదిలేస్తారా వేచి చూడాల్సిందే ప్రజలు ఆవేద వ్యక్తపరుస్తున్నారు

## సారా బట్టీలపై ఎస్ఈబి మెరుపు దాడులు, పలువురుని అరెస్ట్ చేసినట్లు తెలిపిన సిఐ పి.అశోక్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ప్రేమ్ కాజల్ ఆదేశాల ప్రకారం స్థానిక ప్రత్తిపాడు ఎస్ఇబి స్టేషన్ పరిధిలో గల ప్రత్తిపాడు,కిర్లంపూడి మండలాల్లో విస్తృతంగా నాటు సారాయి తయారీదారులు మరియు నాటు సారాయి అమ్మకుదారులపై దాడులు చేసి ఒమ్మంగి గ్రామంలో నాటు సారాయి తయారీకి సిద్ధంగా ఉంచిన 800 లీటర్ల పులిసిన బెల్లపు ఓటను ధ్వంసం చేసి, పది లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకుని పెద్దిపాలెం గ్రామానికి చెందిన పళ్ళ తాసు అనే వ్యక్తిపై కేసు నమోదు చేయడమైనదని ఎస్ ఈ బి సిఐ పి.అశోక్ తెలిపారు.తదుపరి కిర్లంపూడి మండలంలో సోమవరం గ్రామంలో వీధి చిన్నోడు అలియాస్ దాసు అను వ్యక్తిని 10 లీటర్ల నాటు సారాయితో అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినామని అలాగే కిర్లంపూడి కుమ్మర వీధిలో పింకీ గణేశమ్మ అనే స్త్రీ నుండి ఐదు లీటర్ల నాటు సారాయితో కేసు నమోదు చేయడమైనదని,తదుపరి కిర్లంపూడి మండలంలో చిల్లంగి గ్రామంలో దెయ్యాల లక్ష్మి అనే స్త్రీని పది లీటర్ల నాటు సారాయితో కేసు నమోదు చేయడమైనదని ఎస్ ఈ బి సిఐ పి.అశోక్ తెలిపారు.మొత్తం 35 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకుని మరియు 800 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను సారాయి కాచుటకు సిద్ధం చేసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి నలుగురిపై కేసు నమోదు స్థానిక ప్రత్తిపాడు ఎస్సీబీ స్టేషన్లో చేశారని ఎస్ ఈ బి సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.అశోక్ తెలిపినారు.ఈ దాడుల్లో ప్రత్తిపాడు ఎస్సీబీ సబ్ ఇన్స్పెక్టర్, బి.శ్రీనివాసరావు ,హెడ్ కానిస్టేబుల్స్ ఎస్.వెంకన్న దొర,ఎల్ .కృష్ణార్జున, కానిస్టేబుల్స్ ఆర్.దొరబాబు,ఎ. రాజు, ఎం.వెంకటేశ్వరరావు,ఎం. వీరభద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ నిధుల కొరతతో తాగునీటి ఇబ్బందులు



గోకవరం ఆగస్ట్ 18 ప్రజా పాలన: మండలం గాదెలపాలెం పంచాయతీలో వెంకటనగరం గ్రామంలో నెలకొన్న తాగునీటి ఇక్కట్లపై స్పందించినటువంటి మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కోన శివ నాయుడు. గ్రామంలో చేతిపంపులు రిపేర్లు వచ్చి రోజులు గడుస్తున్న బోర్లను బాగు చేయడం లేదని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టకున్న ఫలితం లేకపోతుందని శివ నాయుడు అన్నారు. పంచాయతీలో నిధులు లేవని స్వయంగా అధికారులే సమాధానం ఇస్తున్నారని శివ నాయుడు తెలిపారు. గ్రామంలో అభివృద్ధి కుంటుపడడానికి కారణం ఈ వైసీపీ ప్రభుత్వమేనని శివ నాయుడు అన్నారు. ప్రజలతో ఎన్నుకోబడిన సర్పంచులకు విలువ లేకుండా చేసి సర్పంచ్, కార్యదర్శి సంతకాలు లేకుండానే నిధులను దొడ్డిదారిన ఈ వైసీపీ ప్రభుత్వం లాగేసుకుందని శివ నాయుడు అన్నారు. ఈ ప్రభుత్వం ఎలాగూ పంచాయతీలకు నిధులు కేటాయించడం లేదని కనీసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనైనా గ్రామాలు అభివృద్ధి చెందేవని వాటికి కూడా రాష్ట్ర ప్రభుత్వం అడ్డ తగులుతుందని శివ నాయుడు తెలిపారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కళ్ళు తెరిచి లాగేసుకున్న నిధులను పంచాయతీలకు జమ చేయాలని ప్రభుత్వాన్ని శివ నాయుడు డిమాండ్ చేశారు.

## సంక్షేమం, అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, ఆగస్టు 18 (ప్రజాపాలన ప్రతినిధి) :సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని దీనిలో భాగంగా గ్రామాలను, పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం నియోజకవర్గంలో దళిత, దళిత క్రైస్తవ ప్రాంతాలలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులను దృష్టిలో పెట్టుకొని దళిత ఐక్యవేదిక నాయకులు శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాసును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ గత నాలుగేళ్ల పాలనలో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులను చేయడం జరిగిందని వెల్లడించారు. కులం, మతం, రాజకీయాలతో సంబంధం లేకుండా ఒక ప్రక్క సంక్షేమాన్ని అమలుచేస్తూనే మరో ప్రక్క అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామంలో, వార్డులలో సిసి రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలను కల్పించడం జరిగిందని ప్రస్తుతం భీమవరం, వీరవాసరం మండలాలకు సంబంధించి ఎన్.ఆర్.జి.ఎస్ పథకంలో కోటి 20 లక్షల నిధులు మంజూరయ్యాయని వీటితో గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు.రెండేళ్లపాటు కరోనాతో రాష్ట్ర ఖజానా పూర్తిగా ఆర్థిక లోటు బడ్జెట్లోకి వెళ్లిందని అయినప్పటికీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారని గుర్తుచేశారు. అర్హులైన ప్రతి ఇంటికి నవరత్న పథకాలను అమలుచేస్తూ ఎన్నికలలో ఇవ్వని హామీలను కూడా అమలు చేసిన ఘనత దేశంలో ముఖ్యమంత్రి జగన్ కు మాత్రమే దక్కిందని అన్నారు.ఈ కార్యక్రమంలో దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందరకుమార్, పాలపర్తి జోనా, పట్టెం సుభాకర్, ఆలమూరి బాబ్జి, ఏలేటి సునీల్ కుమార్, ఆచంట ఆనంద్ కుమార్, గొల్ల రాజ్ కుమార్, తాటిపాక సుభాకర్, ఉండ్రు విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటిపై ఎమ్మెల్యే గ్రంధి సమీక్ష

పట్టణంలో మంచినీటి చెరువు నుండి పైపులైను ద్వారా ఓహెచ్ఆర్లకు త్రాగునీరు పంపింగుకు సంబంధించి సీసీ కెమెరాలను ఓహెచ్ఆర్ ల లోపల ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని శివారు ప్రాంతాలలో కొన్నిచోట్ల త్రాగునీరు అందడం లేదని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో అధికారులతో శుక్రవారం సమీక్ష చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పంపింగ్ విధానంలో అక్కడక్కడ లోపాలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, ఇందుకోసం ఓహెచ్ఆర్ల లోపల సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని దీనివల్ల రోజులో పంపింగ్ ఎంత జరిగిందనేది తెలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం వర్షాకాలం అయినప్పటికీ శివారు ప్రాంతాల్లోని కొన్నిచోట్ల త్రాగునీటి ఇబ్బంది ఉండడంతో ఆ ప్రాంతాలకు వాటర్ ట్యాంకులను పంపిస్తున్నామని ఆయన తెలిపారు. అమృత పథకంలో నిర్మిస్తున్న రిజర్వాయర్లను రాబోయే రెండు నెలల్లో ప్రజా వినియోగంలోకి తీసుకురావడం జరుగుతుందని త్వరలోనే 39 వ వార్డు, 4 వ వార్డులలోని రిజర్వాయర్లకు ట్రయల్ రన్ నిర్వహిస్తామని అన్నారు. పట్టణ ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని శాశ్వత ప్రాతిపదికన త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం ఓహెచ్ఆర్ల లోపల ఏర్పాటు చేస్తున్న సీసీ కెమెరాల ద్వారా రోజువారి త్రాగునీరు పంపింగ్ ఎంతవరకు అవుతుందనే దానిపై తాను, మున్సిపల్ ఎంఈ , త్రాగునీటి విభాగపు అధికారులు నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## జె.అన్నవరంలో సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆధ్వర్యంలో పేదలకు భూమి పంచాలంటూ ఆందోళన




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం మండలంజె.అన్నవరం గ్రామంలో ప్రభుత్వ ఎస్సైన్డ్ భూమి వలస భూస్వామైన యార్లగడ్డ సత్యనారాయణ చౌదరి ఆక్రమణలో ఉందని ఆరోపిస్తూ ఆ 26 ఎకరాల పామాయిల్ తోట వద్ద ఆ భూమిని జె.అన్నవరం,ఏలేశ్వరం పేదలకు పంపిణీ చేయాలని సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొసిరెడ్డి గణేశ్వరరావు నాయకత్వంలో సుమారు గంటసేపు పేద ప్రజలతో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా కొసిరెడ్డి గణేష్ మాట్లాడుతూ జె.అన్నవరం గ్రామంలో సర్వే నెంబర్లు 242,243,244,245లలో 26 ఎకరాల 60 సెంట్ల ప్రభుత్వ గయ్యాలి అసైన్డ్ భూమి వలస భూస్వామైన యార్లగడ్డ సత్యనారాయణ చౌదరి కుటుంబ ఆక్రమణలో ఉందని,తన సొంత భూమితో ఈ అసైన్డ్ భూమిని కలుపుకుని నవోదయ అగ్రికల్ అనే ఒక సంస్థ పెట్టినట్లుగాక్రియేట్ చేసి ఈ భూమిని భార్య, కుమారుడు,బంధువులు,మరియు అతని పేరున రిజిస్ట్రేషన్ చేయించుకుని ఎకరం 50 లక్షల రూపాయలకు అమ్మకం పెడుతున్నాడని ఆరోపించారు.నిరుపేదలకు దక్కవలసిన ఆ భూమినిదోపిడీ మార్గంలో విజయవాడలో నివసిస్తున్న సత్యనారాయణ చౌదరి వ్యాపారం చేస్తూ ప్రభుత్వాన్ని,ప్రజలను మోసం చేస్తూ ఉంటే ఊరుకోబోమని హెచ్చరించారు.సంబంధిత రెవెన్యూ అధికారులకు అనేక సార్లు మొర పెట్టికుంటేచివరకు ఆ భూమిని బ్లాక్ లిస్టులో పెట్టినట్లు తెలియజేశారు కానీ ఆ భూమి పేద ప్రజలకు పంచే వరకు పోరాటం చేస్తూ ఉంటామని మీడియాకి తెలిపారు.ఈ కార్యక్రమంలో జె.అన్నవరం గిరిజన సంఘ నాయకులు మాడెం బాబురావు, నాగులపల్లి అర్జునుడు,మరువాడ నాగమణి,ఏలేశ్వరం మహిళా సంఘం నాయకులు గుమ్మడి పాదాలమ్మ,గండేటి నాగమణి, కందుల వరలక్ష్మి, గుణపు వరలక్ష్మి,కాకర నాగమణి మశరపు శంకరమ్మ,కందుల కృపాప్రసాద్,జి.సాయి,ఇండిగబిల్లి వంశీ,నాగులపల్లి సంకురయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన మెగా అభిమానులు



నరసాపురం, ఆగస్టు 18 (ప్రజాపాలన ప్రతినిధి) : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి గునిశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలలో భాగంగా మూడవ రోజు శుక్రవారం నరసాపురం మండలం చిట్టవరం గ్రామంలో అంజనాపుత్ర చిరంజీవి యువసేన ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని చిరు %జూ% అభిమానులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి ఒక మొక్కను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గునిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో అభిమానులు కోపల్లి శ్రీనివాస్, పొలిశెట్టి సత్తిబాబు, చల్లా హేమ, కర్రా శ్రీను, చెన్నంచెట్టి నాగు, జడ్డు సత్తిబాబు, కర్రా జన్ ప్రసాద్, పోలిశెట్టి బాబీ, కర్రా సూర్య తేజ, కేసరి రంగబాబు, కోపల్లి శ్రీను, తెలగంశెట్టి ఉమా, పోలిశెట్టి దుర్గారావు, పొలిశెట్టి మణి, జుట్రూ రామకృష్ణ, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నడిపూడి పెద్దిరాజు, మండల సెక్రటరీ వింజమూరు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ ఎస్ఎం ఫాజిల్ కు సన్మానం



నరసాపురం, ఆగస్టు 18 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను ఉత్తమ తహసిల్దారుగా వరుసగా రెండవసారి ప్రభుత్వ అవార్డు సాధించి ఆగస్టు 15 వేడుకలలో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న నరసాపురం తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ ను, ఎలక్షన్ డీటీ కె. నాగదేవి, జూనియర్ అసిస్టెంట్ టేకు దుర్గా ప్రసాద్ లు అవార్డులు సాధించిన సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, రేషన్ షాపు డీలర్లు వీరిని పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రజలకు వీరు అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల అసోసియేషన్ జిల్లా ప్రతినిధులు అధికారి వీర వెంకట సత్యనారాయణ (ఏసు), పెరుమాళ్ళ సూర్యచంద్రరావు, పలువురు రేషన్ డీలర్లు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు..

## రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి

### నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు



గుంటూరు జిల్లా. గుంటూరు .ఆగస్టు 18( ప్రజా పాలన ప్రతినిధి. )గుంటూరు పట్టణ పరిధిలోని సమస్య ఉన్న ప్రదేశాల్లో ఆర్ఓబీ, ఆర్యూబీ ల ఏర్పాటు జరగటం లో తన వంతు కృషి చేస్తానని నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు పేర్కొన్నారు. గుంటూరు పట్టణ పరిధిలో ఇబ్బంది ఉన్న ప్రాంతాల్లో.. ఆర్ ఓ బీ, ఆర్యూబీ ల నిర్మాణాలకి సంబంధించి.. గుంటూరు తూర్పు శాసన సభ్యులు మహమ్మద్ ముస్తాఫ, మహిళా నాయకులు నూరి పాతిమా, డిప్యూటీ మేయర్ బాల వజ్ర బాబు, కార్పొరేటర్ లు, నాయకులు... గుంటూరు లో ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలును కలిశారు.గుంటూరు లోని,, నెహ్రూ నగర్ సంజీవయ్య నగర్, 3 వంతెనల రహదారి దగ్గర, ఇన్నర్ రింగ్ రోడ్ వైపు గడ్డిపాడు వద్ద.. ఆర్ ఓబీ, ఆర్యూబీల నిర్మాణాలు జరగక.. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీనికి సంబంధించిన మ్యాప్ ను ఎంపీ కి నాయకులు చూపి క్షుణ్ణంగా వివరించారు.ఈ సమస్యలపై వెనువెంటనే గుంటూరు డిఆర్ఎం రామకృష్ణ తో ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు మాట్లాడి.. నిర్మాణాల గురించి వివరించి.. వీలైనంత త్వరగా నిర్మాణం జరిగేలా సహకరించాలని కోరారు. డిఆర్ఎం సానుకూలంగా స్పందించారు.అలాగే పట్టణంలో ఎంతో ప్రాధాన్యత ఉన్న బ్రహ్మనంద స్టేడియం అభివృద్ధి పై చర్చించారు. ఈ స్టేడియం ను ఖేలో ఇండియా పథకం కింద అభివృద్ధి జరిగేలా కృషి చేస్తానని, వీలైతే తన ఎంపీ నిధులు ఇస్తానని ఎంపీ పేర్కొన్నారు.ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు చొరవతో సమిష్టి కృషి చేసి..పట్టణ ప్రజల రైల్వే సమస్య లు, మరియు కొన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని.. ఎమ్మెల్యే మొహమ్మద్ ముస్తాఫా పేర్కొన్నారు.

## హొళగుంద నుండి యాబ్బాటం మీదుగా అదోనికు వెళ్లే రోడ్ సమస్య ఎప్పుడు పరిష్కారం




ఆలూరు ప్రజాపాలన ప్రతినిధి :ఆలూరు నియోజకవర్గం హొళగుంద మండలం పట్టణ లో ఉన్నటువంటి రోడ్డు వ్యవస్థ గాని డ్రైనేజీ వ్యవస్థ గాని చాలా గోరాతి ఘోరమైన పరిస్థితుల్లో ఉంది అయితే అధికారులుకు గానీ ప్రజా ప్రతినిధులుకు గాని నిమ్మకు నీరు ఎత్తినట్లు ప్రదర్శించడం ప్రజలు చేసుకున్న పాపం కాబట్టి ఈ విషయం మనం పక్కన పెడితే ముఖ్యమైన పట్టణాల నుండి హొళగుంద పట్టణానికి రవాణా మార్గం ద్వారా చేరుకోవాలంటే చాలా కష్టతరమైన ప్రయాణం ఏ పట్టనం నుంచి హొళగుంద పట్టణానికి చేరుకోవాలన్న ప్రయాణం అన్నది ఒక సవాలుగా ఉంటుంది కాబట్టి భూమి పూజ చేసిన ఎమ్మెల్యేలు వారికి వత్తస్తు పలుకుతున్నటువంటి పార్టీ కార్యకర్తలు ఇప్పటికైనా మేలుకోకపోతే రాబోయే తరాలకు విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు, ఉద్యోగస్తులు ఇలాంటి ఎంతోమంది అక్కడ వారి వృత్తి చేయడానికి కూడా ఇష్టపడకపోవచ్చు అలాంటి సందర్భం రాకముందే ప్రజా ప్రతినిధులు అధికారులు మేల్కొని ఆదోని నుండి హొళగుంద ,ఆలూరు నుండి హొళగుంద, కర్ణాటక రాష్ట్రం నుండి మార్లమడకి గ్రామం మీద వస్తున్నటువంటి ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలంటే తప్పకుండా రోడ్డు మార్గాన్ని వెంటనే పునర్నిర్మించాలని బహుజన సమాజ్ పార్టీ ఆలూరు నియోజకవర్గం అధ్యక్షులు రామలింగయ్య డిమాండ్ చేస్తున్నాడు

## తుడా చైర్మన్ గా మోహిత్ రెడ్డి నియామకంపై హర్షం



తిరుపతి జిల్లా, పాకాల మండలం, ఆగస్టు 18 (ప్రజాపాలన న్యూస్): తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (తుడా) చైర్మన్ గా చంద్రగిరి నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయులు తిరుపతి రూరల్ ఎంపీపీ, చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, తుడా చైర్మన్ గా నియమితులైన సందర్భంగా సామిరెడ్డిపల్లి గ్రామ పంచాయతి సర్పంచ్ జగన్నాథం రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైఎస్ఆర్సిపి పంచాయతీ కన్వీనర్ వేల్కూరు గోపి, పాకాల డివిజన్ సోషల్ మీడియా కన్వీనర్ రవితేజ, హరిప్రసాద్, చిరంజీవి, గంగయ్య, మోహన్, సుబ్రహ్మణ్యం, శ్రీను, దుర్గాప్రసాద్ లు మోహిత్ రెడ్డిని కలసి దుశ్యాలువతో సత్కరించి పూల బోకే అదించి కృతజ్ఞతలు తెలిపారు...

## ఒకవైపు అభివృద్ధి... మరోవైపు సంక్షేమం... అదే జగన్ లక్ష్యం.



పల్నాడు జిల్లా. నరసరావుపేట .ఆగస్టు 18 (ప్రజా పాలన ప్రతినిధి.) పట్టణంలోని రెడ్డి నగర్ లో రెండు కోట్ల 27 లక్షలతో అభివృద్ధి చేపట్టామని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం నరసరావుపేట పట్టణంలోని 25వ వార్డ్ అనగా రెడ్డి నగర్ సంబంధించిన సచివాలయం పరిధిలో గాను 2.27 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రెడ్డి నగర్ లోని సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ లైన్లు, కల్వర్టులు, వివిధ అభివృద్ధి పనులకు గాను 1.94 కోట్ల రూపాయలతో ప్రారంభించగా, మరో 34 లక్షల రూపాయలతో ఈ రోజు శంకుస్థాపన కార్యక్రమానికి స్థానిక పార్టీ నేతలతో మరియు మునిసిపల్ సిబ్బందితో కలిసి నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ శ్రీనివాస రెడ్డి , కె రవీందర్ రెడ్డి , లక్ష్మీరెడ్డి తిరుపతిరెడ్డి , శివారెడ్డి , రవీందర్ రెడ్డి , రామకృష్ణారెడ్డి , మంగపతి రెడ్డి , దేవి రెడ్డి వెంకటసుబ్బారెడ్డి , వెన్నం చిన్నపరెడ్డి , సదాశివరెడ్డి , నాగార్జున్ రెడ్డి , స్థానిక రెడ్డి నగర్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో 27న పల్నాడు జిల్లాలో జరిగే బస్సు యాత్రను జయప్రదం చేయండి

**సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసారాంబాబు పిలుపు**



పల్నాడు జిల్లా. నరసరావుపేట .ఆగస్టు 18 (ప్రజా పాలన ప్రతినిధి.): రాష్ట్రాన్ని రక్షించుకుందాం .....దేశాన్ని కాపాడుకుందాం నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా సిపి ఐ ఆధ్వర్యంలో జరిగే బస్సు యాత్రను జయప్రదం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన సమరశీల పోరాటాలు నిర్వహించేందుకు బస్సుయాత్ర చేపట్టడం జరిగిందని. శుక్రవారం సిపిఐ కార్యాలయం నరసరావుపేటలో కాసా రాంబాబు మాట్లాడుతూ దేశంలో సంపద మొత్తాన్ని ఆదాని అంబానీలకు దోసి పెట్టే విధానాన్ని ప్రజలందరు గమనించాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని ఒకే ఒక్క భారీ పరిశ్రమ విశాఖ స్టీల్ ప్లాంట్ ని ఐదు కోట్ల ఆంధ్ర ప్రజలు కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు అదేవిధంగా రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుని ఉత్తరాంధ్ర రాయలసీమ ప్రాజెక్టులకు నిధులు కేటాయించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని అధిక ధరలు సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో లేవని ఆయన అన్నారు ఈ నెల 27వ తేదీన గుంటూరు నుండి మధ్యాహ్నం 2 గంటలకు బస్సు యాత్ర.పలనాడు జిల్లా సాతులూరు గ్రామం వద్ద ఘనంగా బస్సు యాత్రకు స్వాగతం పలకాలని అదేవిధంగా నరసరావుపేటలో జరిగే రోడ్డు సోను జయప్రదం చేయాలని సాయంత్రం ఐదు గంటలకు వినుకొండలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని అన్నారు ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్ సిపిఐ నాయకులు ఉప్పలపాటి రంగయ్య ఎస్.కె చిన్నదాన సైదా జమ్ములు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విప్పర్లరెడ్డి పాలెం గ్రామంలో 24 గంటల త్రీఫేస్ విద్యుత్ సరఫరా పథకాన్ని శంకుస్థాపన

**ముఖ్యఅతిథిగా నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



పల్నాడు జిల్లా .నరసరావుపేట రూరల్. ఆగస్టు 18 (ప్రజాపాలన ప్రతినిధి.): రొంపిచర్ల మండలం విప్పర్ల రెడ్డిపాలెం గ్రామంలో 24 గంటల త్రీఫేస్ విద్యుత్ సరఫరా పథకం కార్యక్రమానికి స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు విద్యుత్ అధికారులతో కలిసి నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 24 గంటల త్రీఫేస్ పథకం ద్వారా విప్పల రెడ్డిపాలెం, విప్పర్ల, మర్రిచెట్టు పాలెం, పలు గ్రామాల గాను సుమారు 80 లక్షల రూపాయలతో 2.2 కిలో మీటర్లు,13 ట్రాన్స్ఫర్లు, 500 కొత్త విద్యుత్ స్తంభాలు 24 గంటల విద్యుత్ సరఫరా చేయుటకు శ్రీకారం చేపట్టారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం గుడిని మరియు సిసి రోడ్లు, డ్రెయినేజీలు స్వయంగా వెళ్లి పరిశీలించారు. అదేవిధంగా ఎడ్వర్ట్ పేట గ్రామం నందు గుంటూరు బ్రాంచ్ కెనాల్ (జిబిసి) నుంచి విప్పర్లరెడ్డి పాలెం గ్రామానికి మంచినీటి సరఫరా కొరకు ఎంపీ గారి నిధులతో 19 లక్షల రూపాయలతో ఈ రోజు స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రొంపిచర్ల తహసిల్దార్ , విద్యుత్ శాఖ అధికారులు డిఈ , ఏడి . ఏఈలు, ఆర్డబ్ల్యూఎస్ డిఈ ఏఈలు, సచివాలయం సిబ్బంది, జడ్పిటిసి , ఎంపీటీసీలు, సర్పంచులు, విప్పర్లరెడ్డి పాలెం గ్రామ పెద్దలు, స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో దళితులు, మహిళలకు రక్షణ కరువు



పల్నాడు జిల్లా .సత్తెనపల్లి .ఆగస్టు 18 (ప్రజాపాలన ప్రతినిధి.) వైసీపీ పాలనలో దళితులు, దళిత మహిళలకు రక్షణ కరువైందని లిజై భీమ్ భారత్ పార్టీ (జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నగడ్డ విజయ్ కుమార్లి ఆరోపించారు. శుక్రవారం మధ్యాహ్నం పల్నాడు జిల్లా లిసత్తెనపల్లిలి లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డాక్టర్ సుధాకర్ నుంచి ప్రారంభమైన దమన కాండ, చీరాలలో కిరణ్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం ను చంపి డోర్ డెలివరీ, కడప లో మరో డాక్టర్ అచ్చయ్య, శిరోమండలం, గుంటూరు జిల్లా కంతేరులో దాడి, నంద్యాలలో ఓ యువకుడు ఆత్మహత్య, ప్రకాశం జిల్లా లో నాగమ్మ అనే మహిళ, ఇప్పుడు దర్శి మండలం బొట్లపాలెం గ్రామంలో ఇరువురు దళిత మహిళలపై దాడి జరిగిందని వివరించారు. గ్రామంలో దళిత యువకుడు అగ్రవర్ణాల అమ్మాయిని ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నాడని నెపంతో వారి కుటుంబ సభ్యులైన అక్క, అమ్మల కళ్లల్లో కారం చల్లి పైశాచికంగా దాడి చేసి హతమార్చలని అనుకున్నారని పేర్కొన్నారు. ఒంగోలులో ఓ గిరిజన యువకుడి నోట్లో మూత్రం పోసిన ఘటన మరవక ముందే ఇటువంటి ఘటన జరగటం హేయమైన చర్య చెప్పారు. మొన్నటివరకు దక్షిణ భారత దేశంలో జరిగిన లిపరువు హత్యలులి ఇప్పుడు లిఆంధ్రప్రదేశ్లి కు పాకటం దురదృష్టకరమని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు ఏదో ఒక మూల దళితుల పై రోజు రోజుకు దాడులు, మారణహోమాలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలపై దళితులు, ప్రజా స్వామ్యవాదులు, అంబేద్కర్ వాదులు ఐక్యమై తగిన గుణ పాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.సమావేశంలో పార్టీ సత్తెనపల్లి మండలం అధ్యక్షుడు మాతంగి సుధాకర్ రావు, నాయకులు మహంకాళి వెంకట్రావు, కొరబండి రాబర్ట్, జడ కమల్ కుమార్, దావులూరి, కోటేశ్వరరావు, మాలపాటి దేవరాజ్, నాగేశ్వరరావు, అబ్రహం, రాజ, శ్రీనివాసరావు, దాసరి వెంకటేశ్వర్లు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వాటర్ ట్యాంకర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ ఆగస్టు 18 ప్రజా పాలన ప్రతినిధి పట్టణ పరిధిలోని పలు గ్రామాలలో దాహం కేకలు వినిపి స్తున్న నేపథ్యంలో ఎంపీ కేశినేని నాని సహకారంతో ట్యాంకర్లనుఎంపీ నిధులు రూ.42.50 లక్షల వ్యయం తో నియోజకవర్గానికి 17 నూతన వాటర్ ట్యాంకర్ల ను మంజూరు చేయించారు ఈ టాంకర్లను స్థానిక ఎమ్మెల్యే మొండితో ఒక జగన్మోహన్రావు చేతుల మీ దుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ నియోజకవర్గానికి నిధులు కేటాయిస్తూ ప్రజలకు మేలు చేసేందుకు, అభివృద్ధికి సహకరిస్తున్న ఎంపీ కేశినేని నానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతు న్నట్లు చెప్పారునియోజకవర్గంలోని చందర్లపాడు మండలానికి 8 ట్యాంకర్లు, కంచికచర్ల మండలానికి 2, చందర్లపాడు మండలానికి 3, వీరులపాడు మండలా నికి 3 ట్యాంకర్లు అందజేశారుఈ కార్యక్రమంలో స్థా నిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాం గ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## శ్రావణమాస పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల ఆగస్టు 18 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, శివాలయం లో శ్రావణమాసం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలలో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారుఅనంతరంవేదపండితులు,వేధమంత్రోచ్ఛరణతో ఆశీర్వచనాలు అందజేశారుస్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, తీర్థప్రసాదాలను అందజేశారుఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## నిరుపేదల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు: ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట ఆగస్టు 18 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలో7వ సచివాలయ పరిధిలోని పాతపేటగడ్డ వద్ద నుండి శుక్రవారం నాడు ప్రభుత్వవిప్,శాసనసభ్యులు సామినేని ఉదయభాను గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమం నిర్వహించారు.దీనిలో భాగంగా గ డపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివ రించి వారికి ఇతర సమస్యలు ఏమైనా ఉంటే అడిగి తెలుసుకుని అధికారుల సమక్షంలో ఆ సమస్యలకు పరిష్కారం చూపుతున్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం అభివృద్ధి అని గత పా లకుల మాదిరిగా ప్రచారానికే పరిమితం కాకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతల్లో చేసి చూపుతున్నారన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని వి ధంగా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడమే కాకుండా అర్హులందరికీ సమర్థంగా అమలు చేస్తున్నారని తెలి పారు.ప్రజలకు మంచి చేయాలని సంకల్పంతో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండి ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర,వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్,పట్టణ సచివాలయాలు క న్వీనర్ తుమ్మేపల్లి నరేంద్ర,జాన్ బాషా,ఫిరోజ్ ఖా న్, గోలి శ్రీనివాసు,మూసిని శివ,ఈర్ల రామకృష్ణ,లేదడ్ల వెంకటేశ్వర్లు,కొండా రామస్వామి,దుడక పుల్లారావు తదితర ముఖ్య నాయకులు,అధికారులు,గృహసారథులు,తదితరులు పాల్గొన్నారు

## ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన విశ్వబ్రాహ్మణుల సంఘం



నందిగామ ఆగస్టు 18 ప్రజాపాలన ప్రజలు విశ్వబ్రా హ్మణులకు విశ్వకర్మ పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆ మోదం తెలపడంతో నందిగామ విశ్వబ్రాహ్మణ సం ఘం ఆధ్వర్యంలో మోడీ యొక్క చిత్రపటానికి పా లాభిషేకం చేసి ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకున్నారుఈ పథకంలో భాగంగా చేతివృత్తుల వారికి రాయితీపై రుణాలు ఇవ్వనున్నారు.రోజుకు 500 రూపాయల ఉ పకార వేతనంతో శిక్షణ కార్యక్రమాలు ఇవ్వనున్న కేంద్రం ప్రభుత్వంఆ తర్వాత పరికరాల కొనుగోలు చేసేం దుకు రూ.15 వేలు ఆర్థిక సాయం అందించనుంది శిక్ష ణ తర్వాత 5శాతం వడ్డీతో లక్ష రూపాయల రుణం ఇ వ్వనుందితొలి విడత రుణం సద్వినియోగం చేసుకుం టే అదనంగా మరో లక్ష రుణం ఇవ్వనున్న కేంద్ర ప్రభు త్వం. సెప్టెంబర్ 17న ప్రారంభం కానున్న ఈ పథకం ద్వారా 30లక్షల మంది సంప్రదాయ చేతివృత్తి కళాకా రులు, చేనేత కార్మికులు, స్వర్ణకారులు, కులవృత్తులు చేసేవారు లబ్ధిపొందుతారని వివరించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జన తా పార్టీ నందిగామ నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య-పాల్గొనిఈ పథకాన్ని నియోజకవర్గ వి శ్వకర్మ సంఘాల వారు అందరూ వినియోగించు కోవాలని కోరారుఈ కార్యక్రమంలో బాణాల నాగేశ్వరరా వు. కనగాల మోహన్ రావు. నరసింహ చారి. మండ ల ప్రవాహన కార్యదర్శి సతీషరాంబాబుకృష్ణ. వందే మాతరం అశోక్ బాదర్ల ఆంజనేయులువీసం రాఘవ. టీవీ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## "జవాన్" కి షారుఖ్ కెరీర్ లోనే హైయెస్ట్ బడ్జెట్.?




బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుఖ్ ఖాన్ హీరోగా నటించిన లేటెస్ట్ అవైటెడ్ భారీ చిత్రం "జవాన్" కోసం అందరికీ తెలిసిందే. కోలీవుడ్ స్టార్ దర్శకుడు అట్లీ తెరకెక్కించిన ఈ చిత్రంపై సెన్సేషనల్ హైప్ అయితే ఈ చిత్రంపై నెలకొంది. ఇక ఈ చిత్రం షారుఖ్ గత బిగ్గెస్ట్ హిట్ "పఠాన్" తర్వాత అయితే వస్తున్నా సినిమా ఇది కావడంతో పాన్ ఇండియా లెవెల్ ఆడియెన్స్ ఈ చిత్రం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక ఈ చిత్రంలో దీపికా పదుకోన్ మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి లాంటి బిగ్ స్టార్స్ కూడా నటించారు. అయితే ఈ చిత్రంపై ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ బాలీవుడ్ వర్గాల నుంచి అయితే వినిపిస్తుంది. వారి మాట ప్రకారం ఈ చిత్రానికి మేకర్స్ షారుఖ్ ఖాన్ కెరీర్ లోనే హైయెస్ట్ బడ్జెట్ ని అయితే పెట్టినట్టుగా తెలుస్తుంది. ఇప్పటికి షారుఖ్ గత చిత్రం "పఠాన్" తన కెరీర్ లో హైయెస్ట్ బడ్జెట్ సినిమా కాగా జవాన్ కి అయితే ఏమగా 300 కోట్ల బడ్జెట్ పెట్టినట్టుగా తెలుస్తుంది. దీనితో ఇదే తన కెరీర్ లో హైయెస్ట్ బడ్జెట్ అని టాక్. మరి ఇప్పటికే ట్రైలర్ టీజర్ లలో అయితే ఆ గ్రాండియర్ కనిపించింది. ఇక ఫుల్ ఫ్లెడ్జ్ గా సినిమా ఎలా ఉంటుందో చూడాలి.

# టికెట్ ధరలపై సురేష్ బాబు కొత్త బాణీ!




తెలుగు రాష్ట్రాల్లో సినిమా టికెట్ ధరలు ఎలా ఉంటాయన్నది తెలిసిందే. అగ్ర హీరోల సినిమాలకు తొలి వారం ఒక ధర..అటుపై మరో రకమైన ధర అమలులో ఉంటుంది. సినిమా రిలీజ్ కి ముందు ప్రభుత్వం అనుమతిస్తే అదనంగా పెంచుకునే వెసులు బాటు ఉంటుంది. అందుకు ప్రభుత్వం ముందు కొన్ని రకాల డాక్యువెంట్లు ఉంచాల్సి ఉంటుంది. అంతా ఒకే అనుకుంటే గ్రీన్ సిగ్నెల్ ఇస్తుంది. లేదంటే పాత పట్టిక ప్రకారం టికెట్లు విక్రయించాల్సి ఉంటుంది. ఈనేపథ్యంలో తాజాగా అగ్ర నిర్మాత-డిస్ట్రిబ్యూటర్ సురేష్ బాబు టికెట్ ధరల విషయంలో కొత్త బాణీని తెరపైకి తెచ్చారు. ఓవర్సీ..బెంగుళూరు పట్టణాల తరహాలో ఉన్న పద్దతిని తెలుగు రాష్ట్రాల్లో అనుసరించాలని సూచించారు. వారాంతాల్లో ఒకలా.. మిగతా రోజుల్లో మరోలా టికెట్ రేట్లు పెంచుకునే..తగ్గించుకునే వెసులుబాటు ఉంటే బాగుంటుందంటున్నారు. ఒక వారంలో టికెట్ రేట్లు పెంచుకోవడం లేదా తగ్గించుకోవడం అనే సౌలభ్యాన్ని నేరుగా థియేటర్లకు కల్పించాలన్నారు. గరిష్ట టికెట్ రేటుతో పాటు తగ్గించుకునే వెసులు బాటు ఇవ్వాలి. ఉదాహరణగా.. వారంతంలో టికెట్ 250 రూపాయలు అమ్మితే..సాధారణ రోజుల్లో 150 రూపాయలకు అమ్మాలి. ఇది థియేటర్ మనుగడకి ఎంతో మేలు చేస్తుంది. ఈ మధ్య థియేటర్లో ఆక్యుపెన్సీ పెరిగిందంటున్నారు. అందంతా భ్రమ. ప్రేక్షకులు కేవలం మంచి సినిమాలు చూసేందుకే థియేటర్ వస్తున్నారు. ఫ్లాప్ సినిమాకి ఎలాంటి ఆక్యుపెన్సీ ఉండటం లేదు. ప్రతి రోజూ ఫుట్ ఫాల్ ను గమనిస్తున్నాం. కానీ ఎక్కడా ఆక్యుపెన్సీ శాతం పెరిగినట్టు గమనించలేదన్నారు. ప్రేక్షకులకు ఇప్పుడు చిన్న సినిమా..పెద్ద సినిమా అనే తేడా లేదు. కంటెంట్ ఉంటే ఎలాంటి సినిమా అయినా థియేటర్ కి వెళ్లి చూస్తున్నారు. స్టార్ హీరో సినిమా అంటే ప్రోడక్షన్ బాగుంటుంది. భారీ సెట్లు..విదేశీ లొకేషన్లు ఉంటాయి అన్నది అన్ని సందర్భాల్లో పనిచేయదు. ఇటీవల రిలీజ్ అయిన 'జైలర్' మంచి విజయం సాధించింది. అంతకు ముందు రజనీ కాంత్ సినిమాలన్నీ ఫ్లాప్ అయ్యాయి. 'విరూపాక్ష'..'బేబి' లాంటి చిన్ని సినిమాలు మంచి విజయం సాధించాయి. ఇక్కడ అర్దమైంది ఏంటి? సినిమా కంటెంట్ మాత్రమే కీలక పాత్ర పోషిస్తుందని క్లారిటీ వస్తుంది. మంచి కథలు దొరకకే నిర్మాణం తగ్గించాను..రానా...అభిరామ్ తో మంచి సినిమాలు చేసే ప్లాన్ లో ఉన్నట్లు' తెలిపారు.

## "మగధీర" టైం నుంచీ ఇక్కడికి రావాలి అనుకుంటున్నా: రాజమౌళి




మన తెలుగు సినిమా సహా భారతీయ సినిమా గర్వించదగ్గ దిగ్గజ దర్శకుడు ఎస్ ఎస్ రాజమౌళి తెరకెక్కించిన లేటెస్ట్ భారీ చిత్రం "రౌద్రం రణం రుధిరం" తో ఆ సినిమా హీరోలు రామ్ చరణ్ అలాగే ఎన్టీఆర్ లు గ్లోబల్ క్రేజ్ ని దక్కించుకోగా వారిని ఆ రేంజ్ లో నిలబెట్టిన దర్శకుడు ఎస్ ఎస్ రాజమౌళి కూడా గ్లోబల్ ఫేమ్ ని ఈ చిత్రంతో వారికి సరిసమానంగా తెచ్చుకున్నారు. అయితే జక్కన చేసిన సెన్సేషనల్ వర్క్ బాహుబలి సిరీస్ కన్నా ముందు రాజమౌళి ఇలాంటి సినిమాలు చేయగలరు అని చూపించిన సెన్సేషనల్ హిస్టారికల్ హిట్ చిత్రమే "మగధీర". మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ తో మొదటిసారి కొలాబరేషన్ లో చేసిన ఈ చిత్రం రికార్డులు తిరగరాసిన రాజమౌళి లేటెస్ట్ గా ఈసినిమా విషయంలో తాను ఓ ఇంట్రెస్టింగ్ అంశాన్ని పంచుకోవడం వైరల్ గా మారింది. తాను ఇపుడు తన ఫ్యామిలీతో చిన్న వెకేషన్ లో ఉండగా లేటెస్ట్ గా తన భార్య టాలీవుడ్ ప్రముఖ కాస్ట్యూమ్ డిజైనర్ అయినటువంటి రామా రాజమౌళి గారితో పల్పిట్ పర్వతాలు వీక్షించేందుకు వెళ్లారు. అయితే ఈ పర్వతాలు విషయంలో తాను "మగధీర" సినిమా కోసం రీసెర్చ్ చేస్తున్న సమయంలో ఈ పర్వతాలు ఫోటోలు చూశానని అప్పుడు నుంచి ఇక్కడకి రావాలని అనుకునేవాడిని అది ఇప్పుడు స్టావెంజర్ లో బాహుబలి కాన్సెర్ట్ తో అయితే పూర్తయింది. అని తమ ఇద్దరు ఫోటోలు షేర్ చేసి జక్కన్న ఈ హ్యాపీ మూమెంట్ ని షేర్ చేసుకున్నారు.

## జైలర్ లో ఆ నటుడు, ఒకప్పటి స్టార్ డైరెక్టర్ కొడుకు



టాలీవుడ్ లో ఒకప్పటి స్టార్ డైరెక్టర్ కోదండ రామిరెడ్డి తెలియని వాళు ఎవరూ ఉండరేమో. దాదాపు అందరు సీనియర్ హీరోలతో సినిమాలు తీసి, వారికి బ్లాక్ బస్టర్ హిట్లు ఇచ్చాడు. అలాంటి డైరెక్టర్ కి తన కొడుకుతో సినిమా తీయడం చాలా చిన్న విషయం. కానీ, ఆయన కుమారుడు మాత్రం వేరే భాషలో స్టార్ డైరెక్టర్ల సినిమాలో చిన్న పాత్రలు చేస్తున్నాడు. కోదండ రామిరెడ్డి కుమారుడు సునీల్ రెడ్డి ఇటీవల సూపర్ స్టార్ రజినీకాంత్ జైలర్ మూవీలో కీలక పాత్రలో కనిపించాడు. మీరు కనుక జైలర్ మూవీ చూసి ఉంటే సునీల్ రెడ్డి క్యారెక్టర్ మీరు గుర్తుపట్టే ఉంటారు. ఈ మూవీలో టాలీవుడ్ కమెడియన్ సునీల్ కీలక పాత్ర నటించిన విషయం తెలిసిందే. సునీల్ హీరోగా అవ్వాలని కలలు కంటూ ఉంటాడు. అయితే, సునీల్ పక్కనే మరో పాత్ర ఉంది. తమన్నాకీ, సునీల్ కి మధ్య దూరం పెంచే పాత్రలో ఓ వ్యక్తి నటించాడు. ఆయన క్యారెక్టర్ ఈ సినిమాకి బాగా కలిసొచ్చింది. కమెడియన్ సునీల్ తో పాటు, ఈయన కూడా బాగా నవ్వించాడు. అయితే, ఈ వ్యక్తి ముఖంచూస్తుంటే ఎక్కడో చూసినట్లు ఉందే అని , ఎవరా అని ఆరా తీయగా కోదండరామి రెడ్డి పెద్ద కొడుకు అని తెలసింది. ఈ విషయం తెలిసి అందరూ షాకయ్యారు. అంత పెద్ద డైరెక్టర్ కొడుకు అయ్యి ఉండి, ఇలాంటి చిన్న పాత్రలు చేస్తున్నాడేంటి అని షాకౌతున్నారు. సునీల్ రెడ్డి ఈ సినిమా మాత్రమే కాదు, చాలా సినిమాల్లో నటించాడు. ఎక్కువగా కామెడీ రోల్స్ చేశాడు. డాక్టర్ మూవీలో ఆయన పాత్రకు బాగా గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత మళ్లీ జైలర్ మూవీలో ఆయన పాత్రకు మంచి మైలేజ్ వచ్చింది. ఇక, సునీల్ రెడ్డి తమ్ముడు వైభవ్ రెడ్డి హీరోగా గొడవ అనే సినిమాతో ఇండస్ట్రీకీ పరిచయం అయ్యాడు. అయితే, ఆ సినిమా పెద్దగా క్లిక్ అవ్వలేదు. దీంతో, తమిళ ఇండస్ట్రీలో కి అడుగుపెట్టాడు. వైభవ్ సినిమాలు చేయడం మొదలుపెట్టిన తర్వాత, సునీల రెడ్డి కమెడియన్ గా తన కెరీర్ ని ప్రారంభించడం గమనార్హం. ఏది ఏమైనా ఈ తెలుగు డైరెక్టర్ కుమారుడు, తమిళంలో సత్తా చాటుతున్నాడు.

# చరణ్ నెక్స్ట్ అప్పటినుంచి స్టార్ట్.!




ప్రస్తుతం మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా కియారా అద్వానీ హీరోయిన్ గా దర్శకుడు శంకర్ కాంబినేషన్ లో "గేమ్ చేంజర్" అనే భారీ సినిమా చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే ఇది శంకర్ సహా రామ్ చరణ్ కెరీర్ లో కూడా బెంచ్ మార్క్ ప్రాజెక్ట్ 15వ సినిమా కాగా దీనిపై మంచి హైప్ ఉంది. ఇక ఈ చిత్రం తర్వాత అయితే రామ్ చరణ్ దర్శకుడు బుచ్చిబాబు సానా తో ఓ భారీ చిత్రం చేయనున్న సంగతి తెలిసిందే. అయితే ఇది మళ్ళీ చరణ్ నుంచి ఓ రంగస్థలం తరహా ఓ నాచురల్ అండ్ రస్టిక్ డ్రామా కాగా ఈ సినిమాపై కూడా గట్టి క్రేజ్ ఉంది. అయితే ఈ చిత్రంపై లేటెస్ట్ అప్డేట్ ఒకటి తెలుస్తుంది. దీనితో ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి నుంచి రెగ్యులర్ షూటింగ్ ని అయితే జరుపుకుంటుంది అని తెలుస్తుంది. ఇక ఈ చిత్రంకి ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా మైత్రి మూవీ మేకర్స్ తో నిర్మాత వెంకట సతీష్ కిలారు నిర్మాణం వహిస్తున్నారు.

# సెల్లార్ పార్కింగ్ లో ట్రాక్టర్లు ఏంది సామీ!




సాధారణంగా సినిమా థియేటర్ పార్కింగ్ లో కార్లు..బైక్లు..ఆటోలు ఉంటాయి. కానీ 'గదర్-2' థియేటర్ పార్కింగ్ లో ఏమున్నాయో తెలుసా? పెద్ద పెద్ద చక్రాలతో కూడిన ట్రాక్టర్లు..వాటితో పాటు లోడ్ చేసే తొట్టెలు ఉన్నాయి. ఇదేంటి వెరైటీగా ఉంది వ్యవహారం అనుకుంటున్నారా? ఇది నిజమే. ఆ సినిమా చూడటానికి వచ్చిన వారంతా ట్రాక్టర్లు వేసుకుని థియేటర్ కి వస్తున్నారు. ట్రాక్లర్ పై 'గదర్ -2' పోస్టర్లు... ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకుని రుయ్ రుయ్ అంటూ ట్రాక్టర్ ఇంజిన్లు సెల్లార్ లో దర్శనమిస్తున్నాయి. పంజాబ్ రాష్ట్రంలోని థియేటర్లన్నింటిలో ఇదే సన్నివేశం కనిపిస్తుంది. భారత్ మాతాకి జై అని నినాదాలు చేసుకుంటూ థియేటర్లోకి వస్తున్నారు అభిమానులు. థియేటర్ సిబ్బంది పార్కింగ్ ఖాళీగా లేదు అన్నా వినడం లేదు. వాళ్ల మాటల్ని పెడచెవిన పెట్టి తమ ట్రాక్టర్ ని సెల్లార్ పార్కింగ్ లో పెడుతున్నారు. దానికి సంబంధించి కొన్ని వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుందంటే? ఈ సినిమా ఇండియా-పాకిస్తాన్ స్టోరీ కావడంతో పంజాబీలుంతా ఇలా దేశభక్తిని చాటుకుంటున్నారు. ఇటీవల రిలీజ్ అయిన ఈ సినిమా హిట్ టాక్ తెచ్చుకుంది. సినిమా ప్రేక్షకులందరికీ కనెక్ట్ అయింది. దీంతో ప్రేక్షకాభిమానులు థియేటర్లకి తండోపతండాలుగా తరలి వస్తున్నారు. గతంలో బాలయ్య నటించిన 'అఖండ' సినిమాకి కూడా అభిమానులు గ్రామాల నుంచి లా ట్రాక్టర్ల ద్వారా తరలి వచ్చిన సంగతి తెలిసిందే. ఎక్కడెక్కడో మారు మూల గ్రామాల నుంచి పట్టణాలకు ట్రాక్టర్ల ద్వారా ప్రయాణించి సినిమా చూసి ఇంటికెళ్లారు. పాత కాలం రోజుల్లో ఇలాంటి సన్నివేశాలు ఎక్కువగా కనిపించేది. ట్రాకర్టకంటే ముందు ఎడ్ల బళ్లపై సినిమాలకు వెళ్లేవారు. అంతకు ముందు సినిమా కోసం సైకిల్ లేని వాళ్లు కిలో మీటర్లు నడిచి మరీ వెళ్లేవారు. ప్రస్తుతం అంతా అప్ డేట్ అయినా మళ్లీ ఇలా పాత రోజుల్ని గుర్తు చేస్తున్నారు. ఆ రకంగా నేటి తరం యువతకి ఇదొక వైవిధ్యమైన అనుభూతినిస్తుంది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.